
జూబ్లీహిల్స్ లో
మీ నాటకాలు నడవవు

# అఖండ భూమి
AKANDA BHOOMI TELUGU DAILY
ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక


బెజవాడ దుర్గ గుడిలో ప్రమాణం చేసిన మాజీ మంత్రి జోగి రమేష్

సంపుటి : 01 సంచిక : 11 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 27-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఫేక్ ప్రచారాలకు వైకాపా పర్ఫెక్ట్ అడ్రస్ గా మారింది



- ఫేక్ ప్రచారాలకు వైకాపా కేరాఫ్ అడ్రస్ గా మారిందని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు.
- ఆ పార్టీ పూర్తిగా ఫేక్ ప్రచారాలకు ప్రతీకగా మారిపోయిందని విమర్శించారు.

ఫేక్ ప్రచారాలకు వైకాపా కేరాఫ్ అడ్రస్ గా మారిందని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. మిగతా 2లో

## గంట గంటకూ ప్రజలకు సమాచారం

**'మొంథా' ముంచుకొస్తోంది..**

**అతి భారీ వర్షాలకు అవకాశం**

**అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తం**

**సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష**

బంగాళాఖాతంలో మొంథా తుపాను

ఏపీ తీరం దిశగా పయనం

పీఎంవో కార్యాలయంతో సమన్వయం చేసుకునే బాధ్యతలు లోకేశ్ కు అప్పగింత

మొంథా తుఫాన్ రూపంలో ముంచుకొస్తున్న పెను విపత్తును ఎదుర్కొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సర్వసన్నద్ధమవుతోంది.

తుపాను సహాయక చర్యలకు సంబంధించి ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో)తో సమన్వయం చేసుకునే గురుతర బాధ్యతను లోకేశ్‌కు కేటాయించారు.

కేంద్రం నుంచి అవసరమైన సహాయాన్ని ఎప్పటికప్పుడు రాబట్టడం, రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రానికి నివేదించడం వంటి అంశాలను లోకేశ్ పర్యవేక్షించనున్నారు.

అదే సమయంలో క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించి సమన్వయం చేయనున్నారు.

సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మొంథా తుపానుపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

తుపాను సమయంలో ఒక్క ప్రాణం కూడా పోకూడదని, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం కావాలని ఆయన స్పష్టం చేశారు.



మొంథా తుఫాన్ రూపంలో ముంచుకొస్తున్న పెను విపత్తును ఎదుర్కొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సర్వసన్నద్ధమవుతోంది. సహాయక చర్యలను మరింత మిగతా 2లో

## పవన్‌ను కలవాలి.. భీమవరం గుట్టు విప్పుతా



- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అపాయింట్‌మెంట్ కోరిన గ్రంథి శ్రీనివాస్
- భీమవరంలో పేకాట, అక్రమాలపై ఫిర్యాదు చేస్తానన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే
- కూటమి నేతలే క్లబ్బుల నుంచి మామూళ్లు వసూలు చేస్తున్నారని ఆరోపణ మిగతా 2లో

## పాక్ మాకు మిత్రుడే.. భారత్‌తో బంధం వదులుకోలేం


భారత్, పాకిస్తాన్ విషయంలో అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రుబియో కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో వ్యూహాత్మక సంబంధాల విస్తరిస్తున్న సమయంలో భారత్‌ను దూరం చేసుకోలేమని చెప్పుకొచ్చారు.



వాషింగ్టన్: భారత్, పాకిస్తాన్ విషయంలో అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రుబియో కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో వ్యూహాత్మక సంబంధాల విస్తరిస్తున్న సమయంలో మిగతా 2లో

## ఐర్లాండ్ అధ్యక్ష ఎన్నికల్లో కేథరీన్ కొన్నోలీ ఘనవిజయం

ఐర్లాండ్ రాజకీయాల్లో సంచలన మార్పులు చోటు చేసుకున్నాయి. ఆ దేశ అధ్యక్ష ఎన్నికల్లో కేథరీన్ కొన్నోలీ ఘనవిజయం సాధించారు




డబ్లిన్: ఐర్లాండ్ రాజకీయాల్లో సంచలన మార్పులు చోటు చేసుకున్నాయి. ఆ దేశ అధ్యక్ష ఎన్నికల్లో కేథరీన్ కొన్నోలీ ఘనవిజయం సాధించారు.జరిగిన ఐర్లాండ్ అధ్యక్ష ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి మిగతా 2లో

## పేట్రియాట్‌లు కొంటాం: జెలెన్‌స్కీ

ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తోపాటు పలు ప్రాంతాలు లక్ష్యంగా రష్యా రాత్రి క్షిపణులు, డ్రోన్లతో దాడులు కొనసాగించింది.




కీవ్: ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తోపాటు పలు ప్రాంతాలు లక్ష్యంగా రష్యా రాత్రి క్షిపణులు, డ్రోన్లతో దాడులు కొనసాగించింది. ఈ దాడుల్లో నలుగురు చనిపోగా, 20 మంది వరకు మిగతా 2లో

## టీటీడీ పరకామణి వ్యవహారం కోట్లాది భక్తులను కలిచివేసింది



- టీటీడీలో వెలుగుచూసిన పరకామణి వ్యవహారం దేశవ్యాప్తంగా కోట్లాది భక్తులను తీవ్రంగా కలిచివేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.
- దేవస్థానం పట్ల ప్రజల విశ్వాసం, ఆధ్యాత్మికత, భక్తి అన్నీ ఈ వ్యవహారంలో దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు.
- ఈ ఘటనను చిన్నదిగా చూడడం తప్పు అని స్పష్టం చేస్తూ, ఇది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే పెద్ద విషయం అని పేర్కొన్నారు.

టీటీడీలో వెలుగుచూసిన పరకామణి వ్యవహారం దేశవ్యాప్తంగా కోట్లాది భక్తులను తీవ్రంగా కలిచివేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.దేవస్థానం పట్ల మిగతా 2లో

## 'ఇందిరమ్మ ఇండ్లు' బిల్లుల చెల్లింపుల్లో మార్పులు

**పరిపాలన సౌలభ్యం కోసమే మార్పులు**

**మూడో దశ చెల్లింపులలో స్వల్ప మార్పులు**

**ఈ మార్పును గమనించి సహకరించాలి**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లింక్ చేయడంతో ఈ మార్పులు**

ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో స్వల్ప మార్పులు చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

నాలుగు విడతలుగా అందజేస్తున్న బిల్లుల చెల్లింపుల ప్రక్రియలో స్వల్ప మార్పులు చేసినట్లు పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 90 పని దినాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం (ఐహెచ్‌హెచ్‌ఎల్) పనులను చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున ఈ మార్పు అనివార్యమైందని ఆయన తెలిపారు.

కేవలం చెల్లింపుల షెడ్యూల్‌లో మాత్రమే మార్పులు జరుగుతాయని.. లబ్ధిదారులకు మంజూరు చేసే రూ.5 లక్షల మొత్తంలో ఎలాంటి మార్పు ఉండదని మంత్రి స్పష్టం చేశారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బేస్‌మెంట్ వరకూ నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ వరకు వచ్చిన తరువాత మరో రూ.లక్ష విడుదల చేస్తున్నారు.

ప్రస్తుతం రూఫ్ పూర్తయిన తర్వాత లబ్ధిదారులకు రూ.2 లక్షలను చెల్లిస్తున్నారు.

ఉపాధి హామీ పథకం ద్వారా కలుగుతున్న లబ్ధి (90 రోజుల పనిదినాలమొత్తం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం నిమిత్తం నిర్దేశించిన మొత్తం) వారి ఖాతాల్లోకే నేరుగా జమ అవుతుంది.

తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోంది. తాజాగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇస్తున్న బిల్లుల చెల్లింపు విధానంలో స్వల్ప మార్పులు చేసింది.జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లింక్ చేయడంతో ఈ మార్పులు చేయవలసి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో స్వల్ప మార్పులు చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.నాలుగు విడతలుగా అందజేస్తున్న బిల్లుల చెల్లింపుల ప్రక్రియలో స్వల్ప మార్పులు చేసినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మిగతా 2లో

## కేసీఆర్, బీఆర్ఎస్‌ను అంశాల వారీగానే విమర్శిస్తా



- వారు కాదనుకున్నాకే రాజీనామా చేశా
- మోసపూరిత వ్యక్తులదే పైచేయి అయ్యింది
- 'జూబ్లీహిల్స్'పై నిర్ణయం తీసుకోలేదు
- నా బాధ చెబుతా.. వారి బాధ వింటా!
- బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు అదే వస్తుంది: ఎమ్మెల్సీ కవిత

కొంతమంది కారణంగానే కేసీఆర్‌కు చెడ్డ పేరు వస్తోందని.. బీఆర్ఎసను, కేసీఆర్‌ను అంశాల వారీగా మాత్రమే విమర్శిస్తానని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు ఎందుకు బయటకు వచ్చారో తనకు తెలియదని.. ఆ సమయంలో తాను జైల్లో ఉన్నానన్నారు. తాను బీఆర్ఎసలో ఉన్నప్పుడు మిగతా 2లో

## పేకాట తప్ప మరో ఆట రాని వ్యక్తికి ఒలింపిక్ అసోసియేషన్ పదవి ఇచ్చారు

**కొలికపూడి శ్రీనివాస్ చిన్ని బండారం బయటపెట్టారు**

బందరు గొడుగుపేట స్వామి ఆస్తులపై కన్నేయడం వల్లే చిన్నికి కష్టాలు మొదలయ్యాయని వ్యాఖ్య

టీడీపీ విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేశినేని చిన్ని ఒక మునిగిపోతున్న నావ అని, ఎన్నికల్లో గెలిచిన వెంటనే కన్నుమిన్ను కానకుండా ప్రవర్తించి ఇప్పుడు చిల్లులు పడ్డ చెక్క పడవలా మారారని ఆయన ఎద్దేవా చేశారు.

టీడీపీ విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై మాజీ మంత్రి,



వైసీపీ నేత పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేశినేని చిన్ని ఒక మునిగిపోతున్న నావ అని, ఎన్నికల్లో గెలిచిన వెంటనే కన్నుమిన్ను కానకుండా ప్రవర్తించి ఇప్పుడు చిల్లులు పడ్డ చెక్క పడవలా మారారని ఆయన మిగతా 2లో

## 'ఇది సంస్థాగత హత్య'



మహారాష్ట్రలోని సతారాలో వైద్యురాలి ఆత్మహత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది

ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు.

దీనిని 'సంస్థాగత' హత్యగా ఆయన అభివర్ణించారు.

సతారా: మహారాష్ట్రలోని సతారాలో వైద్యురాలి ఆత్మహత్య దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మిగతా 2లో

## కావాల్సిన పరికరాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలి

**అన్ని మున్సిపాలిటీల్లో కంట్రోల్ రూంలు : మంత్రి నారాయణ**

మొంథా తుఫాను నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఎటువంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకైనా సన్నద్ధంగా ఉండాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.



మొంథా తుఫాను నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎటువంటి పరిస్థితులను మిగతా 2లో

అఖండ భూమి

మంగళవారం 28-10-2025

## పాక్ మాకు మిత్రుడే.. భారత్‌తో బంధం వదులుకోలేం

భారత్‌ను దూరం చేసుకోలేమని చెప్పుకొచ్చారు. భారత్‌తో ఉన్న చారిత్రాత్మక, బలమైన, ముఖ్యమైన సంబంధాలను పణంగా పెట్టబోమని తెలిపారు.మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్‌తో మార్కో రుబియో ఈరోజు భేటీ కానున్నారు. ఈ నేపథ్యంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 'పాక్‌తో అమెరికా సంబంధాలపై కొన్ని కారణాల రీత్యా భారత్‌కు ఆందోళనలు ఉన్నాయి. వేర్వేరు దేశాలతో మాకు సంబంధాలు ఉండాలనేది భారత్ అర్థం చేసుకోవాలి. ఎన్నడూ భారత్‌తో బంధాలను మేం వదులుకోబోమని క్లారిటీ ఇచ్చారు. ఇదే సమయంలో పాక్‌తో వ్యూహాత్మక సంబంధాల విస్తరణలో మాకు అవకాశాలు కనిపిస్తున్నాయి. దౌత్యం, దానితో ముడిపడిన అంశాల వరకు భారతీయులు ఎంతో పరిపక్వతతో ఉంటారని నేను భావిస్తున్నాను. ఎందుకంటే మాతో సంబంధాల్లేని కొన్ని దేశాలతో భారత్‌కు అనుబంధం ఉంది. అందువల్ల ఇదంతా పరిపక్వతతో కూడిన, ఆచరణీయ విదేశాంగ విధానం' అని చెప్పుకొచ్చారు. అలాగే, రష్యాతో చమురు కొనుగోళ్ల సంబంధాలను మళ్లించుకునేందుకు భారత్ ఇప్పటికే సంసిద్ధత వ్యక్తంచేసిందని చెప్పారు.

## ఐర్లాండ్ అధ్యక్ష ఎన్నికల్లో కేథరీన్ కొన్నోలీ ఘనవిజయం

కేథరీన్ కొన్నోలీ ఘన విజయం సాధించారు. ఆమె 63.4శాతం ఓట్లతో గెలుపొందగా.. ప్రత్యర్థి హీథర్ హంఫ్రీస్ 29.5శాతం ఓట్లతో పరాజయం పాలయ్యారు.ఐర్లాండ్ అధ్యక్షురాలిగా ఎన్నికైన కేథరీన్ కొన్నోలీకి గాల్వే ఎంపీగా సేవలందించిన అనుభవం ఉంది. అలాగే బారిస్టర్‌గా, క్లినికల్ సైకాలజిస్ట్‌గా పనిచేశారు. అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం.. ఐర్లాండ్ రాజధాని డబ్లిన్‌లో జరిగిన మీడియా సమావేశంలో యూరోపియన్ యూనియన్‌పై విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్య విలువలు, శాంతి కోసం పోరాడతానని హామీ ఇచ్చారు.'నేను వినే అధ్యక్షురాలిని, ఆలోచించే అధ్యక్షురాలిని, అవసరమైనప్పుడు మాట్లాడే అధ్యక్షురాలిని అవుతాను. మనం కలిసి అందరికి విలువ ఇచ్చే కొత్త గణతంత్రాన్ని నిర్మించగలం' అని ప్రకటించారు.

## పేట్రియాట్‌లు కొంటాం: జెలెన్‌స్కీ

గాయపడ్డారు. కీవ్‌పై వేకువజామున జరిగిన బాలిస్టిక్ క్షిపణి దాడిలో ఇద్దరు చనిపోగా, 13 మంది గాయపడ్డారు. దాడుల్లో ఒక భవనానికి నిప్పంటుకుంది. కూల్చిన క్షిపణి శకలాలు బహిరంగ ప్రదేశంలో పడిపోవడంతో సమీపంలోని వాహనాలు, భవనాల కిటికీల అద్దాలు ధ్వంసమయ్యాయని అధికారులు తెలిపారు. నీప్రోపెట్రోవ్‌స్క్ ప్రాంతంపై జరిగిన మరో దాడిలో ఇద్దరు చనిపోగా ఏడుగురు క్షతగాత్రులయ్యారు. పలు అపార్ట్‌మెంట్ భవనాలు, నివాస గృహాలు దెబ్బతిన్నాయని అధికారులు వెల్లడించారు. రష్యా ప్రయోగించిన 9 క్షిపణులు, 63 డ్రోన్లకు గాను నాలుగు మిస్సైళ్లు, 50 డ్రోన్లను మధ్యలోనే కూల్చివేసినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది.నిత్యం భయపెడుతున్న రష్యా దాడుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించేందుకు వెంటనే పేట్రియాట్ రక్షణ వ్యవస్థలను తమకు సమకూర్చాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా, యూరప్, జీ7 దేశాలకు విజ్ఞప్తి చేశారు.

## టీటీడీ పరకామణి వ్యవహారం
## కోట్లాది భక్తులను కలిచివేసింది

ప్రజల విశ్వాసం, ఆధ్యాత్మికత, భక్తి అన్నీ ఈ వ్యవహారంలో దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ఈ ఘటనను చిన్నదిగా చూడడం తప్పు అని స్పష్టం చేస్తూ, ఇది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే పెద్ద విషయం అని పేర్కొన్నారు. నగరంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఒక వ్యక్తి నేరం చేసిన తర్వాత డబ్బు తిరిగి ఇచ్చినా, ఆ నేరం రద్దవదని, చట్టప్రకారం నేరం నేరంగానే మిగిలిపోతుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు పరకామణి లెక్కల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, కౌంటింగ్ చేసే సిబ్బంది ఎంపిక నుంచి సీసీ కెమెరాల పర్యవేక్షణ వరకు ఆధునిక టెక్నాలజీ వినియోగించాలన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి భక్తుల నమ్మకానికి సమాధానం ఇవ్వాలని, టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ ఈ విషయాన్ని ప్రజల ముందు ఉంచినందుకు ప్రశంసించారు. ఈకార్యక్రమంలో జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి, ఎల్వీ సుబ్రహ్మణ్యం, చిలుకూరు రంగరాజన్ స్వామి, జె.డి. లక్ష్మీనారాయణ ప్రసంగించారు.

## కేసీఆర్, బీఆర్ఎస్‌ను అంశాల వారీగానే విమర్శిస్తా

ఎవరైనా ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉంటే వారితో మాట్లాడేదాన్నని.. వారిని పార్టీలోనే ఉంచే ప్రయత్నం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తన విషయంలో పార్టీ ఏకపక్ష నిర్ణయం తీసుకుందని.. అసలు తాను బయటకు రావాలని అనుకోలేదన్నారు. నిజామాబాద్‌లో జనంబాట కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ఆదివారం ఓ హోటల్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. అనివార్య పరిస్థితుల్లోనే పార్టీ బయటకు వచ్చానని.. వారు కాదనుకున్న తర్వాతే రాజీనామా చేశానని తెలిపారు. పార్టీలో ఉండగా మాట్లాడాల్సిన అన్ని చోట్ల మాట్లాడానని.. కానీ పార్టీకి నష్టం చేసే, బాధ్యత మరిచిన మోసపూరిత వ్యక్తులదే పైచేయి అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్ల కారణంగానే బీఆర్ఎస్, కేసీఆర్‌కు నష్టం జరగనుందన్నారు. ఐదేళ్ల క్రితమే ఎవరి పనితీరు ఏంటని తెలుసుకొని ఉంటే మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయేది కాదని చెప్పారు. తాను బీఆర్ఎసలో తిరుగుబాటు చేయలేదని..అంత అవకాశమివ్వకుండానే బయటకు పంపారని చెప్పారు.

## ఫేక్ ప్రచారాలకు వైకాపా పర్ఫెక్ట్ అడ్రస్ గా మారింది

ఆ పార్టీ పూర్తిగా ఫేక్ ప్రచారాలకు ప్రతీకగా మారిపోయిందని విమర్శించారు.కర్నూలు బస్సు అగ్ని ప్రమాదాన్నీ కూడా రాజకీయంగా వాడుకుంటూ ఫేక్ ప్రచారానికి తెరలేపడాన్ని తప్పుబట్టారు. ఒక బైకర్ మద్యం సేవించి బైకు నడిపి ప్రమాదానికి కారణమైతే, దాన్ని కూడా బెల్టు షాపులతో కొంప ముంచిన ప్రభుత్వం అంటూ వైకాపా తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. విషాద ఘటనలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం వైకాపాకు అలవాటుగా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని భ్రమరావతి అంటూ వైకాపా ఫేక్ ప్రచారాలు చేసిందన్నారు.ఇన్ సైడర్ ట్రేడింగ్ పేరుతో రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టేందుకు యత్నించిన ఘనత కూడా వైకాపాకు దక్కుతుందన్నారు. పింక్ డైమండ్ అంటూ రాష్ట్ర ప్రజలను వైకాపా గతంలో తప్పుదోవ పట్టించిన విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా కోడి కత్తి కేసు అంశంలో ఏమైందో అందరికీ తెలుసని పేర్కొన్నారు. ఇలా ఏ విధంగా చూసుకున్న ఫేక్ ప్రచారాలను పుట్టించడమే కాకుండా వాటిని నమ్మించేందుకు వైకాపా యత్నించడం సరికాదన్నారు. అబద్ధాలు - అసత్యాలతో ప్రజలను తప్పుదోవ పట్టించడమే వారి అసలు లక్ష్యమా అని ఎమ్మెల్యే నసీర్ ప్రశ్నించారు

## పవన్‌ను కలవాలి.. భీమవరం గుట్టు విప్పుతా

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసేందుకు అనుమతి ఇవ్వాలని భీమవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అభ్యర్థించారు. భీమవరంలో జరుగుతున్న పేకాట వ్యవహారంపై ఆయన సంచలన ఆరోపణలు చేశారు. కూటమి ప్రభుత్వంలోని కొందరు నేతలే క్లబ్బుల నుంచి నెలవారీ మామూళ్లు వసూలు చేస్తున్నారని, ఈ అక్రమాలన్నింటినీ డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లాలనుకుంటున్నానని తెలిపారు.గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ.. భీమవరంలో పేకాటపై సీఎం చంద్రబాబు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించడాన్ని స్వాగతిస్తున్నానని, ఆయన అవకాశం ఇస్తే నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలపై పూర్తి వివరాలు అందిస్తానని అన్నారు. "కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచింది. గత 14 నెలలుగా క్లబ్బుల నుంచి కొందరు డబ్బులు వసూలు చేస్తున్నారు.

## జూబ్లీహిల్స్ లో మీ నాటకాలు నడవవు

ఎవరి గూబ గుయ్యి అంటుందో.. హరీశ్‌రావుకి తొందరలోనే తెలుస్తుందని, ఎన్నికలు వచ్చాయి అని ఆయన పనికిరాని మాటలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.ఉపఎన్నిక అంటే హరీశ్‌రావుని ట్రబుల్ షూటర్ అని డబ్బా కొట్టేవాళ్ళు అని, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఎంత డబ్బు పెట్టారో ప్రజలందరికీ తెలుసు అన్నారు. జూబ్లీహిల్స్‌లో కూడా అదే చేద్దాం అనుకున్నారు కానీ, మీ నాటకాలు నడవవు అని ఫైర్ అయ్యారు. ఆదివారం చామల కిరణ్ కుమార్?రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లక్ష ఇల్లు ఎక్కడ కట్టారు? ఎవరికిచ్చారు? హరీశ్ రావు చెప్పాలని, అధికారాన్ని చేతిలో పెట్టుకొని ఇష్టానుసారంగా నాళాలను చెరువులని కబ్జాలు చేశారని ఆరోపించారు.చిన్న వాన పడితే హైదరాబాద్‌లో తిరగలేని పరిస్థితి నెలకొన్నది, దానికి కారణం ఎవరు అని చామల ప్రశ్నించారు. నవీన్ యాదవ్ పేరు రాగానే బీఆర్ఎస్ ఇంకా గెలవదని తెలిసిపోయిందని, ఎవరు గూండాలు ఎవరు డబ్బులతో గెలవాలని చూస్తున్నారో వచ్చే నెల 11వ తారీఖు ప్రజలు నిర్ణయిస్తారని చామల కిరణ్ కుమార్?రెడ్డి స్పష్టం చేశారు.

## బెజవాడ దుర్గ గుడిలో ప్రమాణం చేసిన మాజీ మంత్రి జోగి రమేష్

ఆంధ్రప్రదేశ్ లోని ములకలచెరువు, ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం కేసు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడు అయిన జనార్ధన్ రావు తనతో ఈ పనిని మాజీ మంత్రి జోగి రమేష్ చేయించాడని పోలీసులకు తెలిపాడు.దీంతో అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర దుమారం రేపింది. అయితే మాజీ మంత్రి మాత్రం తనకు ఈ కేసుతో ఎటువంటి సంబంధం లేదని, నిందితులు ఉద్దేశపూర్వకంగానే ఇలా చెప్పారని ఆయన తెలిపారు. అలాగే కల్తీ మద్యం కేసులో తనకు ఎటువంటి సంబంధం లేదని ఏడు కొండలు సాక్షిగా, ఇంద్రకీలాద్రి సాక్షిగా ప్రమాణం చేసేందుకు సిద్ధం అని, సీఎం చంద్రబాబు తనతో పాటు వచ్చి ప్రమాణం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఈ రోజు విజయవాడలోని దుర్గమ్మ ఆలయానికి వచ్చిన మాజీ మంత్రి జోగి రమేష్.. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కల్తీ మద్యం పేరుతో నా హృదయం గాయపరిచారని.. ఇకపై చేయబోనని, ఈ కేసులో తాను నార్కో ఎనాలసిస్, లైవ్ డిటెక్టర్ పరీక్షకు సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగి రమేష్ తేల్చి చెప్పారు.

# 'ఇందిరమ్మ ఇండ్లు' బిల్లుల చెల్లింపుల్లో మార్పులు

జాతీయ ఉపాధి హామీ పథకం కింద 90 పని దినాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం (ఐహెచ్‌హెచ్ఎల్) పనులను చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున ఈ మార్పు అనివార్య మైందని ఆయన తెలిపారు. కేవలం చెల్లింపుల షెడ్యూల్‌లో మాత్రమే మార్పులు జరుగుతాయని.. లబ్ధిదారులకు మంజూరు చేసే రూ.5 లక్షల మొత్తంలో ఎలాంటి మార్పు ఉండదని మంత్రి స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బేస్‌మెంట్ వరకూ నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ వరకు వచ్చిన తరువాత మరో రూ.లక్ష విడుదల చేస్తున్నారు. అలాగే.. ప్రస్తుతం రూఫ్ పూర్తయిన తర్వాత లబ్ధిదారులకు రూ.2 లక్షలను చెల్లిస్తున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కలుగుతున్న లబ్ధి (90 రోజుల పనిదినాలమొత్తం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం నిమిత్తం నిర్దేశించిన మొత్తం) వారి ఖాతాల్లోకే నేరుగా జమ అవుతుంది. ఈ నేపథ్యంలో లబ్ధిదారులు ఇంటి శ్లాబ్ వేసిన తర్వాత చెల్లించే మొత్తాన్ని రూ.1.40 లక్షలుగా అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి వివరించారు. ఇకపై శ్లాబ్ పూర్తయిన తర్వాత రూ.1.40 లక్షలను మాత్రమే లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని, మిగిలిన మొత్తాన్ని (రూ.60 వేలను) కూడా లబ్ధిదారుల ఖాతాల్లో ఉపాధి హామీ పథకం కింద అందజేస్తారని తెలిపారు. అలాగే ఇంటి నిర్మాణం పూర్తయిన తరువాత మిగిలిన లక్ష రూపాయలను విడుదల చేస్తారు. పరిపాలనా సౌలభ్యం రీత్యా ఈ మార్పులు అనివార్యం అయ్యాయని, లబ్ధిదారులు ఈ మార్పును గమనించి సహకరించాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోంది. తాజాగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇస్తున్న బిల్లుల చెల్లింపు విధానంలో స్వల్ప మార్పులు చేసింది.జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లింక్ చేయడంతో ఈ మార్పులు చేయవలసి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణ పనుల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 90 పని దినాలను, వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మాణం చేసేందుకు కేంద్రం అనుమతించిన కారణంగా ఈ మార్పులు చేయాల్సిన అవసరం వచ్చిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.లబ్ధిదారులకు చెల్లింపులలో చోటు చేసుకున్న ఈ స్వల్ప మార్పులు కేవలం లబ్ధిదారుల షెడ్యూల్ కు మాత్రమే పరిమితం అవుతాయని 5 లక్షల రూపాయలు చెల్లింపులు మాత్రం ఎటువంటి మార్పు ఉండదని మంత్రి వెల్లడించారు. పరిపాలన సౌలభ్యం కోసమే ఈ మార్పులు చేసినట్టు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.ప్రస్తుతం ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా మొదటి, రెండో దశలు పూర్తయిన తర్వాత లక్ష రూపాయల చొప్పున లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తున్నామని, ఈ రెండు దశలో చెల్లింపులను ఎటువంటి మార్పు ఉండదని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. మూడవ దశలో ఇచ్చే రెండు లక్షల రూపాయలను ఒక లక్ష అరవై వేల రూపాయలకు తగ్గించి మిగిలిన మొత్తాన్ని తర్వాతి దశల్లో జమ చేస్తామని పొంగులేటి తెలిపారు.ఈ మార్పులను గమనించి లబ్ధిదారులు అందరు సహకరించాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా, వారికి ఏవైనా ఇబ్బందులు ఉంటే, సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసింది. మినహా మిగతా అన్ని రోజుల్లో 18005995991టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసే లబ్ధిదారులు తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని పేర్కొంది.కాల్ సెంటర్ ఏర్పాటు చేసిన తర్వాత నెల రోజుల్లోనే 14,950 ఫిర్యాదులు అందగా, ఫిర్యాదులలో ఎక్కువ శాతం బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని చెప్పినట్లుగా తెలుస్తోంది. ఏది ఏమైనా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో చోటు చేసుకున్న మార్పులను అర్థం చేసుకొని లబ్ధిదారులు సహకరించాలని ప్రభుత్వం కోరుతోంది.

# గంట గంటకూ ప్రజలకు సమాచారం

సమర్థంగా, వేగంగా చేపట్టే క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు... మంత్రి నారా లోకేశ్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. తుపాను సహాయక చర్యలకు సంబంధించి ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో)తో సమన్వయం చేసుకునే గురుతర బాధ్యతను లోకేశ్‌కు కేటాయించారు. కేంద్రం నుంచి అవసరమైన సహాయాన్ని ఎప్పటికప్పుడు రాబట్టడం, రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రానికి నివేదించడం వంటి అంశాలను లోకేశ్ పర్యవేక్షించనున్నారు. అదే సమయంలో క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించి సమన్వయం చేయనున్నారు.సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మొంథా తుపానుపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తుపాను సమయంలో ఒక్క ప్రాణం కూడా పోకూడదని, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం కావాలని ఆయన స్పష్టం చేశారు. తుఫాన్ కదలికలు, తాజా పరిస్థితులపై ప్రజలకు ఎప్పటికప్పుడు రియల్ టైమ్‌లో సమాచారం అందించాలని ఆదేశించారు. మంగళవారం ఉదయం నుంచి ప్రతీ గంటకూ ఒక బులిటెన్ విడుదల చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. సమాచార వ్యవస్థకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసేందుకు శాటిలైట్ ఫోన్లు వాడాలని, అవసరమైన చోట ప్రత్యేకంగా మొబైల్ టవర్లు ఏర్పాటు చేయాలని నిర్దేశించారు.తుపాను ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న 2,707 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. 110 మండలాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడితే, పవర్ బ్యాకప్ కోసం 3,211 జెనరేటర్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. సముద్ర తీర ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించాలని, వారికి 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని స్పష్టం చేశారు.ప్రస్తుతం కాకినాడకు 680 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్న మొంథా తుపాను, గంటకు 16 కిలోమీటర్ల వేగంతో తీరం వైపు దూసుకొస్తోందని అధికారులు సీఎంకు వివరించారు. దీని ప్రభావంతో ఇప్పటికే కోస్తాంధ్రలో వర్షాలు మొదలయ్యాయని, మంగళవారం కృష్ణా జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనూ భారీ వర్షాలు పడొచ్చని అంచనా వేశారు. మంగళవారం రాత్రికి తుపాను తీరానికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించామని, సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులందరినీ వెనక్కి రప్పించామని తెలిపారు.ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, అగ్నిమాపక సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. రహదారులు దెబ్బతిన్నా, విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలినా వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు అవసరమైన యంత్రాంగం, సామగ్రిని సిద్ధం చేయాలన్నారు. తుఫాన్ అనంతరం పారిశుధ్య లోపంతో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతల కోసం 108, 104 వాహనాలను అందుబాటులో ఉంచాలని, అన్ని పీహెచ్‌సీల్లో యాంటీ స్నేక్ వెనోమ్, యాంటీ ర్యాబిస్ వ్యాక్సిన్లు ఉండేలా చూడాలన్నారు. పంట నష్టం జరగకుండా రైతులకు టార్పాలిన్లు పంపిణీ చేయాలని, పశుసంపదను కాపాడాలని చెప్పారు.గతంలో వచ్చిన తిత్లీ, హుద్‌హుద్ వంటి తుపాన్ల అనుభవాన్ని పాఠంగా తీసుకుని పనిచేయాలని అధికారులకు సూచించారు. విధుల్లో అలసత్వం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ప్రభుత్వానికే దక్కుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. జహీరాబాద్‌లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో చదివి ఎంబీబీఎస్‌లో సీట్లు పొందిన మైనారిటీ గురుకుల విద్యార్థులను, వారి తల్లిదండ్రులను తెలంగాణ భవన్‌లో కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, పిల్లలు ప్రయోజకులైనప్పుడు తల్లిదండ్రులు చాలా సంతోషిస్తారని, ఈ విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించడంలో కేసీఆర్ పాత్ర ఉన్నందుకు తాము ఎంతో సంతోషపడుతున్నామని చెప్పారు. ఒక్క జహీరాబాద్ నుంచి 16 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించారని, ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, సైంటిస్టులు అవుతున్నారని చెప్పారు.

## పేకాట తప్ప మరో ఆట రాని వ్యక్తికి ఒలింపిక్ అసోసియేషన్ పదవి ఇచ్చారు

ఎద్దేవా చేశారు.పేర్ని నాని మాట్లాడుతూ, "ఎమ్మెల్యే కొలికపూడి ఎవరో నాకు టీవీలో చూడటం తప్ప వ్యక్తిగతంగా పరిచయం లేదు. ఒకవేళ ఆయన నాతో మాట్లాడి ఉంటే, ధైర్యంగా మాట్లాడాడని చెప్పేవాడిని. కానీ, ఆయనే ఎంపీ చిన్ని బతుకు బస్టాండ్ చేసి బట్టలూడదీశారు. చిన్ని హైదరాబాద్‌లో చేసిన పాపాలన్నీ ఇప్పుడు బయటపడుతున్నాయి" అని వ్యాఖ్యానించారు.బందరులోని గొడుగుపేట వేంకటేశ్వర స్వామి చాలా మహిమ గల దేవుడని, గతంలో టీడీపీ హయాంలో ఆ స్వామి భూములు కొట్టేయాలని ప్రయత్నించిన ఓ పెద్దాయన అనారోగ్యం పాలయ్యారని నాని గుర్తుచేశారు. ఇప్పుడు ఎంపీ చిన్ని కూడా ఆ స్వామి ఆస్తులపై కన్నేయడం వల్లే ఆయనకు ఈ పరిస్థితి వచ్చిందని తాను భావిస్తున్నట్లు తెలిపారు."పేకాట తప్ప మరో ఆట తెలియని కేశినేని చిన్నికి ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చారు. విజయవాడ ఉత్సవ్‌లో ఆయనకు 11 కోట్ల రూపాయల నష్టం వచ్చింది. మరోవైపు, జగ్గయ్యపేట, నందిగామ దగ్గర ఇసుక ఉన్నప్పటికీ, దాన్ని హైదరాబాద్‌కు తరలించలేని పరిస్థితి నెలకొంది. బూడిదంతా లోకేశ్ లాగేశారు" అని పేర్ని నాని ఆరోపించారు. చిన్ని వ్యవహారశైలి వల్లే ఆయన రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడిందని నాని అభిప్రాయపడ్డారు.హైదరాబాద్‌లో టీడీపీ ఎంపీ చిన్ని పాపాలన్నీ రోడ్డెక్కేశాయని మాజీ మంత్రి పేర్నినాని ఎద్దేవా చేశారు. టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్,ఎంపీ కేశినేని చిన్ని వివాదంపై పేర్నినాని స్పందించారు.ఈ సందర్భంగా కేశినేని చిన్నికి పేర్నినాని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ ను టీవీలో తప్ప నేనెప్పుడూ చూడలేదు.కేసినేని చిన్ని మునిగిపోతున్న నావ మాదిరి కనిపిస్తున్నాడు. జగ్గయ్యపేట,నందిగామలో ఇసుకను కూడా లాగేసుకున్నారు. దేవాదాయ భూముల్లో ఎగ్జిబిషన్ పెట్టి పీకల్లోతు మునిగిపోయాడు. హైదరాబాద్‌లో చిన్ని పాపాలన్నీ రోడ్డెక్కేశాయి'అని వ్యాఖ్యానించారు. బలోపేతమే లక్ష్యంగా భారత్ ముందుకెళ్తుందని ప్రధాని మోదీ ప్రకటించారు. అనిశ్చిత పరిస్థితుల్లోనూ ప్రపంచ సుస్థిరతకు, ప్రగతికి భారత్-ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం శక్తివంతమైన పునాదిగా మారుతోందని మోదీ వ్యాఖ్యానించారు. మలేసియాలోని కౌలాలంపూర్ నగరంలో ప్రారంభమైన ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో మోదీ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ శాంతిభద్రతలకు ఉగ్రవాదం పెను ముప్పుగా పరిణమించిందని, దీనిని ఎదుర్కొనేందుకు అందరం సమైక్యంగా ఉండాల్సిన అవసరం ఏర్పడిందని మోదీ అన్నారు. ఆసియాన్ ఇండియా ట్రేడ్ ఇన్ గూడ్స్ అగ్రిమెంట్(ఏఐటీఐజీఏ)ను వీలైనంత త్వరగా సమీక్షించాలని మోదీ అభిలషించారు. మోదీ ప్రసంగ వివరాలను తర్వాత భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. "ఏఐటీఐజీఏ ఒప్పందం 15 ఏళ్ల క్రితం అమల్లోకి వచ్చింది. ఇప్పుడు భారత్ ఆసియాన్ దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు బలోపేతమైతే ఇరు దేశాల ప్రజలు ఎంతో ప్రయోజనం పొందుతారు. ప్రాంతీయ సహకారం సైతం ఇనుమడిస్తుంది"అని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ సందర్భంగా ఆసియాన్, భారత్‌ల ఆర్థిక ప్రగతికి బాటలువేసే కీలకమైన సుస్థిర పర్యాటకంపై ఇరువర్గాలు ఒక ప్రకటన విడుదలచేశాయి. "ఇండోపసిఫిక్‌లో ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య(ఆసియాన్) కూటమికి భారత్ గట్టి మద్దతుదారుగా నిలుస్తోంది. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం అమలు కోసం ఆసియాన్ భారత్ ప్లాన్ ఆఫ్ యాక్షన్‌కు మద్దతు పలుకుతున్నాం. త్వరలో రెండో ఆసియాన్%-%భారత్ రక్షణ మంత్రుల సమావేశం, రెండో ఆసియాన్ భారత్ నౌకావిన్యాసాలు జరుపుదాం"అని మోదీ అన్నారు. "విశ్వమానవాళిలో నాలుగో వంతు జనాభాకు భారత్, ఆసియాన్ దేశాలే ప్రాతినిధ్యంవహిస్తున్నాయి.

## కావాల్సిన పరికరాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలి

ఎదుర్కొనేందుకైనా సన్నద్ధంగా ఉండాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పరిస్థితులు అదుపు తప్పకుండా ఉండేందుకు అన్ని మున్సిపాలిటీల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదే విధంగా ప్రజలకు వాతావరణ పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం అందజేయాలన్నారు. తుఫాను కారణంగా రహదారులపై నేలకొరిగే చెట్లను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు.అందుకోసం కావాల్సిన పరికరాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పునరావాస కేంద్రాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలన్నారు. నిరంతరం నీటి సరఫరా కోసం కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా జాగ్రత్త పడాలన్నారు. వీలైనంత వరకు తుఫాను కారణంగా కలిగే నష్టాన్ని నివారించేందుకు పని చేయాలని మున్సిపాలిటీ అధికారులు, సిబ్బందిని కోరారు.మున్సిపల్ కమిషనర్లతో మంత్రి నారాయణ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొంథా తుపాన్‌పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తుపాన్‌తో ఎలాంటి పరిస్థితులు ఏర్పడినా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు.అన్ని మున్సిపాలిటీల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ.. ముందస్తు సమాచారం అందేలా చూడాలన్నారు. రోడ్లపై చెట్లు కూలితే వెంటనే తొలగించేలా అవసరమైన యంత్రాలు అందుబాటులో ఉంచాలని చెప్పారు. పునరావాస శిబిరాల సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు అందించాలని వివరించారు. విద్యుత్ అంతరాయం, తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి నారాయణ ఆదేశాలు జారీ చేశారు.మరోవైపు మంత్రి పార్థసారథి మొంథా తుపాన్‌పై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దూసుకొస్తున్న మొంథా తుపాన్ వల్ల ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా.. అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి పార్థసారథి ఆదేశించారు. ఈ సందర్భంగా %మీడియా%తో ఆయన మాట్లాడారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే ప్రత్యేక అధికారులు నియమించినట్లు పేర్కొన్నారు. లోతట్టు ప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.తుపాన్ తీవ్రతను బట్టి పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలించాలని సూచించారు. మ్నెంథాను ఎదుర్కొనేందుకు అన్ని రకాల ముందస్తు చర్యలు చేపడుతన్నట్లు చెప్పారు. వివిధ శాఖల అధికారులు 24/7 అప్రమత్తం ఉండాలంటూ ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి పార్థసారథి వెల్లడించారుమాట్లాడిన ఆయన.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎర్రగడ్డ నుంచి తెలంగాణ భవన్ వరకూ ఆయన ఆటోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ఆటో డ్రైవర్ల పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 161 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, ఆ కుటుంబాలన్నీ ఇప్పుడు రోడ్డుమీద పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన ఆటో కార్మికుల ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. అలాగే ఆటో కార్మికులంతా ధైర్యంగా, ఓర్పుగా ఉండాలని, ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు. తెలంగాణ భవన్ వరకూ రమేష్ గౌడ్ అనే వ్యక్తి ఆటోలో వచ్చానని, ఆటో తోలుతూ తన కొడుకు స్కూల్ ఫీజు కట్టలేకపోతున్నానని, ఇంటి అద్దె, ఖర్చులు, ఆటో ఫైనాన్స్ అన్ని ఖర్చులు ఎక్కువైపోతున్నాయని అతను వాపోయాడన్నారు. రూ.5 వేల కోట్లు ఖర్చుపెట్టి రోడ్లు వేస్తున్న ప్రభుత్వానికి.. ఆటోడ్రైవర్లకు ఇచ్చేందుకు డబ్బులు లేవని అబద్ధాలు చెప్పడం దారుణమన్నారు.

# 'ఇది సంస్థాగత హత్య'

ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. దీనిని 'సంస్థాగత' హత్యగా ఆయన అభివర్ణించారు. ఈ ఘటన దరిమిలా న్యాయం కోసం పోరాడుతున్న బాధిత కుటుంబానికి అండగా నిలుస్తానని ఆయన ప్రకటించారు. ఈ ఘటనకు సంబంధించి వెలువడిన కొన్ని నివేదికలను గుర్తుచేస్తూ, రాహుల్ గాంధీ 'బీజేపీతో సంబంధం కలిగిన కొందరు ప్రముఖులు.. బాధిత వైద్యురాలిని అవినీతి ఊబిలోనికి నెట్టేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఈ ఘటన నాగరిక సమాజపు మనస్సాక్షిని కదిలించే విషాదమని ఆయన అన్నారు. తన వైద్యంతో ఇతరుల రోగాలను తగ్గించాలని ఆశపడిన వైద్యురాలు.. అవినీతి వ్యవస్థలో కూరుకుపోయిన నేరస్థుల వేధింపులకు గురయ్యిందని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరస్తుల నుండి ప్రజలను రక్షించే బాధ్యత కలిగిన అధికారులే.. అమాయక మహిళపై అత్యంత దారుణానికి పాల్పడ్డారని రాహుల్ పేర్కొన్నారు.ఇది ఆత్మహత్య కాదు.. ఒక సంస్థాగత హత్య అంటూ రాహుల్ తన 'ఎక్స్' పోస్టులో పేర్కొన్నారు. అధికారం నేరస్థులకు కవచంగా మారినప్పుడు, ఎవరి నుండి న్యాయం ఆశించగలం? డాక్టర్ మరణం.. బీజేపీ ప్రభుత్వ అమానవీయ కోణాన్ని బహిర్గతం చేస్తున్నది. న్యాయం కోసం చేస్తున్న ఈ పోరాటంలో బాధిత కుటుంబానికి అండగా నిలుస్తాం. భారతదేశంలోని ప్రతి ఆడబిడ్డ భయపడనవసరం లేదు. వారికి అండగా ఉంటూ, వారి తరపున మేము న్యాయం పోరాటం చేస్తాం అని రాహుల్ పేర్కొన్నారు. రాత్రి సతారాలోని ఒక హోటల్ గదిలో ఒక మహిళా డాక్టర్ ఉరి వేసుకున్నారు. ఆమె స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో కాంట్రాక్టు ప్రాతిపదికన వైద్యాధికారిగా పనిచేస్తున్నారు. ఫల్టాన్ సిటీ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్ బదానే తనపై నాలుగుసార్లు అత్యాచారం చేశాడని, ఇంటి యజమాని కుమారుడు ప్రశాంత్ బంకర్ వేధింపులకు గురి చేశాడని ఆమె సూసైడ్ లేఖలో రాశారు. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.భాగమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. నాణ్యమైన ఆరోగ్య సేవలు ఏ ఒక్క పౌరుడి కూడా దూరం కారాదని నొక్కి చెప్పారు. ఆమె ఘజియాబాద్‌లోని ఇందిరాపురంలో ప్రైవేట్ ఆస్పత్రి యశోద మెడిసిటీని ప్రారంభించారు. 'ప్రభుత్వ ప్రాధామ్యాల్లో ప్రజలను వ్యాధుల బారిన పడకుండా రక్షణ కల్పించడం, ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపర్చడం కూడా ఉన్నాయి. అందుకే, దేశవ్యాప్తంగా ఆరోగ్యరంగంలో మౌలిక వనరుల కల్పన, వైద్య సేవల విస్తరణ నిరంతరం కొనసాగుతూనే ఉంది. ఇలాంటి ప్రయత్నాల ఫలితంగానే ఆరోగ్యకరమైన, అభివృద్ధి చెందిన భారత్ కల సాకారమవుతుంది'అని ముర్ము తెలిపారు. అభివృద్ధి దిశగా దేశం వేగంగా ముందుకు సాగాలంటే ప్రతి పౌరుడూ ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరముందన్నారు. నాణ్యమైన వైద్య సేవలను మారుమూల ప్రాంతాల్లోనూ అందించేందుకు ప్రైవేట్ రంగం కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడికీ మెరుగైన వైద్యసేవలను అందించాలన్న లక్ష్యం నెరవేరాలంటే ప్రైవేటు సంస్థలు సైతం తమ అమూల్యమైన సేవల అందుబాటులోకి తేవాల్సిన అవసరముందని రాష్ట్రపతి తెలిపారు. ఆరోగ్య రంగంలో పనిచేస్తున్న వైద్య నిపుణులంతా దేశానికీ కూడా సేవలందిస్తున్నట్లేనన్నారు. కేన్సర్ చికిత్సకు వాడే జీన్ థెరపీ వంటి దేశీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ఐఐటీ%-%బాంబే వంటి సంస్థలతో సంబంధాలను కలిగి ఉండాలని సూచించారు. 'ఎంతో అంకితభావంతో పనిచేస్తున్న మిమ్మల్ని అభినందిస్తున్నాను. దేశ ప్రయోజనాలే ప్రాతిపదికగా ఎంతో సేవాభావంతో నిజాయతీగా పనిచేస్తున్న యశోద ఆస్పత్రి యాజమాన్యానికి ప్రశంసలు'అని పేర్కొన్నారు. తల్లి పేరుతో యశోద మెడిసిటీ ఆస్పత్రిని నెలకొల్పిన చైర్మన్ డాక్టర్ అరోరాను రాష్ట్రపతి ఈ సందర్భంగా ప్రశంసించారు.

## వాసవి మెడికల్ కాంప్లెక్స్ నందు సి సి.రోడ్డుకు శంకుస్థాపన...!



**చిలకలూరిపేట అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్) :** పట్టణంలోని 9వ వార్డు నందు మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు వాసవి మెడికల్ కాంప్లెక్స్ నందు 17.3 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయుటకు శంకుస్థాపన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు మున్సిపల్ ఛైర్మన్ షేక్. షేక్ రఫాని, 9వ వార్డు కౌన్సిలర్ విల్సన్ మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు, మున్సిపల్ డిఈ. అబ్దుల్ రహీం,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, పట్టణ అధికార ప్రతినిధి మల్లి బాబు, వెంకటేశ్వర్లు వెంకటరావు మరియు 9వ వార్డు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాండవ జలాశయం నుండి నీరు విడుదల

డి ఈ అనురాధ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల తాండవ జలాశయం నీటిని సోమవారం విడుదల చేశారు తుఫాను నేపథ్యంలో మూడు రోజులు వర్షాలు పడతాయని హెచ్చరిక నేపథ్యంలో ముందు జాగ్రత్తగా 937 క్యూసెక్కుల నీరు ఒక గేటు నుండి అవుట్ ఫ్లో కి విడిచి పెట్టడం జరుగుతుంది ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 350 అడుగులు గాను ప్రస్తుతం 377 .80 అడుగులు నీరు ఉంది మరింత నీటిమట్టం పెరుగుతున్న కొలది మిగిలిన గేట్లు ద్వారా దిగువకు మరింత నీరు విడుదల చేయడం జరుగుతుందని అందువలన నది పరివాహక ప్రాంతాలలో గల గ్రామాల ప్రజలు గడ్డల్లో ఏటి వాగుల్లో దిగరాదని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు

## ముంతా తుఫాన్ ప్రభావం పై ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ అత్యవసర సమావేశం

ఏలేరు పరివాహ ప్రాంతాలలో గండ్లు, గట్లు పటిష్టపరిచేందుకు ఇసుక సంచులు సరఫరా చేసేందుకు చర్యలు ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ బస్వా వీరబాబు



**కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట, కిర్లంపూడి అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ముంతా తుఫాన్ ప్రభావంతో ఏలేరు పరివాహ ప్రాంతాలలో తీసుకోవలసిన చర్యలు పై జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో పెద్దాపురం ఇరిగేషన్ కార్యాలయంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ బస్వా వీరబాబు అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏలేరు వరదల కారణంగా ఏర్పాటు గండ్లు, గట్లు పటిష్టపరిచేందుకు పనులకు సంబంధిత నీటి సంఘం వారి సమన్వయంతో చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా గండ్లు, గట్లు పట్టిష్టపరిచేందుకు ఇసుక, సంచులు ఓకే రా సామాగ్రి రెవెన్యూ శాఖ వారి ద్వారా సరఫరా చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ వారిని కోరడం జరిగిందని అన్నారు. ఏలేరు ప్రాజెక్టు నుండి దిగువకు నీటిని విడుదల చేసినప్పుడు ఏలేరు ఇన్ఫ్లో పరిగణలోకి తీసుకుని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడమైనది. ఎప్పటికప్పుడు సంబంధిత నీటి సంఘం ద్వారా రైతులను సమన్వయం చేసుకుని తీసుకోవాల్సిన చర్యలపై చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూషన్ కమిటీ ప్రెసిడెంట్లు సోము సత్యనారాయణ, గణపతిరాజు వెంకట సుబ్బరాజు, వేదుళ్ళ రాజశేఖర్, నీలం శ్రీనివాస్, ప్రాజెక్ట్ డి ఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 20వ వార్డులో పర్యటించిన మున్సిపల్ ఛైర్మెన్ ,కమిషనర్, డి ఈ ఈ లు



**చిలకలూరిపేట అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్ ):** మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణంలోనీ 20వ వార్డు నందు పెద్ద మసీదు బజార్, సిద్ధబత్తిని వీధి కళామందిర్ సెంటర్ తవ్వా శ్రీరాములు వీధి, తాషా బజార్ నందు ప్రజలు ఎదుర్కొంటున్న ఉన్న సమస్యను పరిష్కరించవలసిందిగా మున్సిపల్ అధికారులకు సూచించిన మున్సిపల్ ఛైర్మన్ షేక్. రఫాని ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు ,మున్సిపల్ డిఈఈ షేక్ అబ్దుల్ రహీం ,మున్సిపల్ ఏఈ లు సచివాల సిబ్బంది 20వ వార్డు లోని టిడిపి నాయకులు సెక్రటరీలు, ప్రెసిడెంట్ లు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముంతా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు లో పాల్గొనడానికి హిందూ బంధువులు కదిలి రావాలి

భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి



**కాకినాడ జిల్లా అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశంయువనాయకులు సత్య సనాతన గో సంరక్షణ పరిషత్ అధ్యక్షులు భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు, పాలచర్ల నాగేంద్ర చౌదరి ముంతా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు పాల్గొనాలని పిలుపునిచ్చి మాట్లాడుతూ హిందూ బంధువులారా, మన కాకినాడ జిల్లాలో తుఫాను ప్రభావం పెరుగుతుంది, ఏలేరు కాలువ ఉద్రిక్తంగా ప్రవహిస్తుంది, కాలవ పరిసర ప్రాంతాలు ముంపుకి గురయ్యే అవకాశాలు ఉన్నాయి, ఈ పరిస్థితిలో తుఫాను ప్రభావం వల్ల ఎక్కడ అసౌకర్యం కలిగిన, మన హిందూ బంధువులందరూ వాలంటీర్లుగా స్వచ్ఛందంగా సేవ చేయడానికి సిద్ధంగా ఉండాలి, మానవసేవే మాధవసేవ అనుకుని, మానవత దృక్పథంతో ప్రతి ఒక్క హిందూ బంధువులు సేవలు అందించవలసిన అవసరం ఎంతో ఉంది, ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండండి, ముఖ్యంగా మన కాకినాడ జిల్లా ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, భారతీయ ధర్మ పరిషత్, మిగతా మన హిందూ సంస్థలు అందరూ కూడా సేవలు అందించడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరుతున్నాను అని నాగేంద్ర చౌదరి అన్నారు.

## మెంథా తుఫాను పై మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు సమీక్ష సమావేశం...

తుఫాన్ సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలి...




**చిలకలూరిపేట అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం నాడు మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు మెంథా తుఫాన్ పై అప్రమత్తంగా ఉండాలనీ.. మొంథా తుఫాన్ తో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు,తుఫాన్ ప్రభావంతో ప్రజలనుంచి వచ్చే సమస్యలు తెలిపేందుకు సహాయక చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే మన కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని , ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ముందస్తుగా సమాచారం అందేలా చూడాలనీ అన్నారు.రోడ్లపై చెట్లు కూలితే వెంటనే తొలగించేలా అవసరమైన యంత్రాలు అందుబాటులో ఉంచాలనీ. విద్యుత్ కు అంతరాయం కలిగినా, తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలనీ మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు సమీక్ష సమావేశం లో అధికారులకు ఆదేశించారు.. ఈ సమీక్ష సమావేశం లో మున్సిపల్ డి ఈ.ఈ.అబ్దుల్ రహీం.మేనేజర్ మొహిద్దిన్.శానిటరీ ఇనస్పెక్టర్ లు సిహెచ్ రమణారావు, సునీత,ఏఈ లు,మణి. అల్తాఫ్, అన్సారీ,టౌన్ ప్లానింగ్ అధికారులు. వెంకటేశ్వర్లు, బి.రాజేష్. షేక్ ఖాదర్..తదితరులు పాల్గొన్నారు

# కార్తీక సోమవారం భక్తులతో పోటెత్తిన శైవ క్షేత్రాలు.

**ఆలమూరు, అక్టోబర్ 27(అఖండ భూమి న్యూస్):** కార్తీక మాసం పరమ పవిత్రం.. హరి హరులకెంతో ప్రీతికరం.. అందుకే ఈ మాసంలో శివునికి అత్యంత ప్రీతికరమైన సోమవారాల్లో శైవాలయాలు భక్తులతో పోటెత్తాయి. శివనామస్మరణంతో మారుమ్రోగుతాయి.. సంవత్సరములు వచ్చే అన్ని నెలల్లోకి కార్తీక మాసం అత్యంత పవిత్రమైనది. అందున సోమవారం ఎంతో ప్రాసత్యం సంతరించుకుంది. వేకువ జామున బ్రహ్మ ముహూర్తాన పుణ్యస్నానాలు చేసి శివ ధ్యానంతో పరమశివుడి అనుగ్రహం కోసం పంచామృతాలు, గంగాజలం, తేనె, విభూది, పలు ఫల రసాలు, రుద్రాభిషేకం చేయించి శివ వ్రత నియమాలు పాటించారు. అలా చేయటం వల్ల సిరి సంపదలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈశ్వరాలయాలు దీప కాంతులతో శోభలు వెదజల్లాయి. కార్తీక మాస మొదటి సోమవారం వేకువ జామునే మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాల్లో బారులు తీరారు. తెల్లవారుజామున దీపపు ప్రమిదల్లో జ్యోతులు వెలిగించి మహాదేవునికి మంగళ నీరాజనాలు అందించారు. వేద పండితులు నమకచమక సహితంగా రుద్రాభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా ఆలమూరు మండలం హరిహర మహా క్షేత్రమైన మడికి శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి సమేత సోమేశ్వర స్వామి వారి ఆలయంలో అర్చక స్వాములు కాళ్ళకూరి కామేశ్వర శర్మ, అయ్యలూరి బ్రహ్మన్న ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు, అలాగే చొప్పెల్ల శ్రీ పార్వతి సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో అర్చక స్వాములు యలమంచిలి పళ్ళంరాజు(రాజశేఖర్),బుచ్చిరాజు సోదరులు ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. మూలస్థాన అగ్రహారంలో ఉమా సమేత



మూలేశ్వర స్వామి వారు, పెనికేరులో పార్వతి సమేత ఇష్ట కాంతేయ స్వామి, నర్సిపూడిలో పార్వతి సమేత సోమేశ్వర స్వామి, ఆలమూరులో భట్టీశ్వర స్వామి, చింతలూరులో పార్వతీ సమేత



పృద్వేశ్వర స్వామి, జొన్నాడలో పార్వతి సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ఈవో మద్దూరి శివరామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## అతివృష్టి కారణంగా దేవనకొండ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి



నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలి..

దేవనకొండ మండల వ్యవసాయ మరియు తహసీల్దార్ కార్యాలయాల ముందు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా...

**దేవనకొండ అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, రైతుసంఘం జిల్లా నాయకులు వై.కండప్ప లు డిమాండ్ చేశారు. సోమవారం దేవనకొండ వ్యవసాయ మరియు తహసీల్దార్ కార్యాలయం ముందు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో కురిసిన అధిక వర్షాల కారణంగా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వేలకు వేలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ఉల్లి, పత్తి, కందులు, ఆముదము, టమోటా తదితర పంటలు సాగు చేస్తే అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. దాదాపు ఒక ఎకరాకు 60వేల నుండి 90 వేల వరకు పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి వారిని ఆదుకోవాలని కోరారు. మండల రైతాంగం అధిక వర్షాల కారణంగా పంటలు పూర్తిగా నష్టపోయారని ప్రతి రైతుకు పరిహారంగా ఎకరాకు 50 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతులతో కలిసి ర్యాలీ, ధర్నా అనంతరం రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలపై మండల వ్యవసాయ అధికారి మరియు తాసిల్దార్ కు వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీపీఐ మండల సహాయ కార్యదర్శి బజారి,రంగస్వామి, రామంజి, తెర్నేకల్ సుధాకర్, రవీంద్రా ,లోకయ్య, లింగన్న, భాస్కర్,దస్తగిరి, సుబ్బయ్య, యూనుస్, మనోహర్, శంకర్, మస్తాన్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంచంద్రావతి కళ్యాణ మండపంలో ట్రస్ట్ బోర్డుసభ్యుల ప్రమాణస్వీకారం

**(శ్రీశైలం అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానంధర్మకర్తల మండలి సభ్యులుగా నియమితులైన సి. హెచ్. భరద్వాజశర్మ, జి. గంగమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు వీరితో ప్రమాణం చేయించారు. చంద్రవతి కల్యాణమండపములో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి ముఖ్యతిథిగా విచ్చేశారు. దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు ఎ. అనిల్‌కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో నియామకం కాబడిన ఇద్దరు సభ్యులైన సి. హెచ్. భరద్వాజశర్మ మరియు జి. గంగమ్మ మరియు ప్రత్యేక ఆహ్వానితులు ఎ. శ్రీనివాసులు వారిని కార్యనిర్వహణాధికారి వారు ముందుగా స్వాగతించారు. అనంతరం సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమములో శ్రీశైలంశాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ అక్టోబరు 16న ,భారత ప్రధాన మంత్రివర్యుల క్షేత్ర పర్యటన ద్విగ్విజయం అయినందుకు ముందుగా అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ సహాయ సహకారాలతో శ్రీశైలక్షేత్ర అభివృద్ధిలో నూతన ధర్మకర్తలమండలి కృషి చేయాలని, సామాన్య భక్తులకు వసతి, దర్శన సౌకర్యాలను విస్తృతస్థాయిలో అమలు చేయాలని అన్నారు. అలాగే నూతన ధర్మకర్తల మండలిలో చెంచు గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, శ్రీశైలక్షేత్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నారన్నారు. ప్రణాళికబద్ధంగా క్షేత్రాన్ని అభివృద్ధి



చేయడం జరుగుతుందన్నారు. తరువాత ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ అధికారుల సమన్వయంతో కార్తికమాసంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. అక్టోబరు 31వ తేదీన జరిగే కృష్ణమ్మహారతి, నవంబరు 14న జరిగే కోటి దీపోత్సవం, నవంబరు 18వ తేదీన జరిగే తెప్పోత్సవం ఏర్పాట్లను కూడా పకడ్బందీగా చేయడం జరుగుతుందన్నారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావుగారు మాట్లాడుతూ నూతన ధర్మకర్తల మండలి సహాయ సహకారాలతో, ప్రభుత్వాల ఆదేశాలకు అనుగుణంగా అమలు పరుస్తూ శ్రీశైలక్షేత్ర మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న భక్తులరద్దీకి అనుగుణంగా ఆయా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. తరువాత ఈ ప్రమాణస్వీకారం చేసిన సి. హెచ్. భరద్వాజశర్మ,జి. గంగమ్మలు





ప్రసంగించారు. ధర్మకర్తల మండలిలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాకు అవకాశం కల్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తమ శాయ శక్తులా దేవస్థానం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. మా చెంచు గిరిజనులయందు నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టినందుకుబుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు

## బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి దంపతులు



**త్రిపురాంతకం అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం లోని శ్రీ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన బాల త్రిపుర సుందరీదేవి అమ్మవారి ఆలయాన్ని సోమవారం సందర్శించిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి దంపతులు. వారికి ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ ఈవో బొంత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మేళ తాళాల భజంత్రీలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం కుంకుమార్చనఅలతో పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలను వారికి అందజేశారు తీర్థ ప్రసాదాలను వారు స్వీకరించారు ఆయన వెంట ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరు నిరీక్షణ బాబు తో పాటు త్రిపురాంతకం మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు భారీగా పాల్గొన్నారు

## అన్నా క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం నిర్వహించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ఈవారంఅన్న క్యాంటీన్ దాత జుజ్జవరపు శ్రీనివాస్ చౌదరి బుజ్జి దంపతులు

ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేట గ్రామానికి చెందినఈవారం అన్న క్యాంటీన్ దాత జుజ్జవరపు శ్రీనివాస్ చౌదరి బుజ్జి దంపతులు ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేటమండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి మాట్లాడుతూగత నాలుగున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వారం అన్న క్యాంటీన్ శ్రీనివాస్ చౌదరి ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించామని, తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వఅన్న క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, పాండ్రంగి రాంబాబు, మండపాక అప్పన్న దొర, వేములకొండ జోగారావు, దేగల సత్తిబాబు, దాపర్తి సీతారామయ్య, నండ్ల చిరంజీవి, ఎండి కాజా, షేక్ వల్లి, పుర్రె వీరబాబు, అప్పాజీ, కే చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## వై పాలెంలో నూతనంగా ఓపెన్ చేసిన యం-స్వస్త్ క్లినిక్ పై అవగాహన





**యర్రగొండపాలెం అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మన (గ్రోమోర్ తరుపున పుల్లల చెరువు రోడ్డు యందు పార్క్ సమీపంలో నూతనంగా ఓపెన్ చేయబడిన యం-ప్పపై క్లినిక్ క్లినిక్ నందు 650/- 1090/- 1350/- ఇన్సురెన్స్ పాలసీలు చేయించుకుంటా ఈ క్లినిక్ డాక్టర్ కన్సల్టెన్సీ ఫ్రీ మెడిసన్ ఒక సంవత్సరం పాటు ఫ్రీగా పొందగలరు .వై పాలెం వినుకొండ రోడ్ అయప్ప స్వామి గుడిలో హెల్త్ చెకప్పులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయప్ప జను పాల్గొన్నాడు. వివరాలు మన గ్రోమార్ ఇన్సురెన్స్ మేనేజర్ సూరికెట్టి. హరీష్, 9494084194 అంతే కాకుండా లైఫ్ ఇన్సురెన్స్, హెల్త్, మోటర్ “ చేయించ బడును .

## మొంథా తుఫాన్ పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మాజీ డిసిసి ఛైర్మన్ రాష్ట్ర టిడిపి కార్యదర్శి “ఎం వివి ప్రసాద్ “



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాన్ ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర మాజీ జిసిసి ఛైర్మన్ టిడిపి కార్యదర్శి ఎం వి వి ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఎం వివి ప్రసాద్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో రైతాంగం వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉంటారని అధికారులు కూటమి ప్రభుత్వం హెచ్చరించినట్లుగా వాగులు , చెరువులు, ఎత్తయిన భవనాలు చెట్లు వద్ద రాదని కోరారు. తుఫాన్ ప్రభావం తో ప్రజానీకం ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కో రాదని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహించి అధికారులను అప్రమత్తం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే అల్లూరి జిల్లా కలెక్టర్, పోలీస్ రెవిన్యూ యంత్రాంగం ప్రజలను అప్రమంతంగా ఉండాలని సూచించడం జరిగిందన్నారు. కావున గిరిజన ప్రజానీకం అందరూ అధికారులు ప్రభుత్వం చెప్పిన సూచనలు పాటిస్తూ అత్యవసర సమయాల్లో తప్ప బయట ప్రాంతాల్లో తిరగరాదని కోరారు ముఖ్యంగా ఘాట్రోడ్లో వర్షాలు పడినప్పుడు ప్రయాణాలను నిలుపుకోవాలని కోరారు

# తుఫాన్ నేపథ్యంలో ముందస్తు చర్యలు

# ప్రతిపాడు నియోజకవర్గంలో విస్తృత పునరావాస ఏర్పాట్లు

**ప్రతిపాడు అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** తుఫాన్ ప్రభావం దృష్ట్యా ప్రతిపాడు నియోజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో, సంబంధిత అధికారుల సమన్వయంతో విస్తృత స్థాయిలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. వర్షాలు, ఈదురు గాలులు, వరదల ప్రభావం వల్ల ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా మాట్లాడుతూ, “తుఫాన్ తాకిడికి గురయ్యే ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రజలకు త్రాగునీరు, నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు నిరంతరంగా అందించేందుకు అవసరమైన వనరులను సిద్ధంగా ఉంచాం” అని తెలిపారు. విద్యుత్ అంతరాయం సంభవించినా గ్రామాల్లో త్రాగునీటి సరఫరా నిలిపిపోకుండా జనరేటర్లు, ట్రాక్టర్లు, జెసిబీలను సిద్ధంగా ఉంచినట్లు ఆయన చెప్పారు. ప్రతిపాడు మండలంలో 25 పునరావాస కేంద్రాలు, 14 జెసిబీలు, 19 ట్రాక్టర్లు, 12 జనరేటర్లు ఏర్పాటు చేశారు. రౌతులపూడి మండలంలో 11 పునరావాస కేంద్రాలు, 8 జెసిబీలు, 5 ట్రాక్టర్లు, 8 జనరేటర్లు సిద్ధం చేశారు. ఏలేశ్వరం మండలంలో 19 పునరావాస కేంద్రాలు, 6 జెసిబీలు, 10 ట్రాక్టర్లు, 8 జనరేటర్లు ఏర్పాటు చేశారు. శంఖవరం మండలంలో 9 పునరావాస కేంద్రాలు, 5 జెసిబీలు, 14 ట్రాక్టర్లు, 8 జనరేటర్లు సిద్ధం చేశారు. అదే విధంగా ఏలేరు జలాశయం నుండి 4,500 టీఎంసీల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేసినప్పటికీ, ప్రజలు ఎలాంటి భయాందోళన చెందవలసిన అవసరం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నీటి విడుదల పూర్తిగా నియంత్రణలో ఉందని, ఎలాంటి నష్టం సంభవించదని ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజలు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు మరియు సౌకర్యాలను వినియోగించుకోవాలని, అవసరమైతే కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా విజ్ఞప్తి చేశారు

# పట్ట బద్రులు సైతం రోజు కూలీలుగా శ్రమ దోపిడి కూలితో రోజు గడిపేస్తున్నారు

ఉబయ గోదావరి జిల్లా యువతకు ఉపాధి మార్గాలు చూపించండి .

విద్యా ప్రాగణాల్లో మెరుగైన భద్రతా సౌకర్యాలు కల్పించండి .

సిమ్మా దుర్గారావు , కోరారు ,

రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ..



**రాజమహేంద్రవరం అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ఉపాధి లేని యువత వద్ద కూడా లంచం తీసుకోవటం తప్పు . వారిని కౌన్సిలింగ్ చేసి పంపండి అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి ) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి సీనియర్ సెక్యులర్ సిమ్మా దుర్గారావు పేర్కొన్నారు .. ఉబయ గోదావరి జిల్లాలో 65 % యువతకు ఉపాధి అవకాశలు లేక వ్యర్థ జీవితాలతో బ్రతుకుతున్నారు . పట్ట బద్రులు సైతం రోజు కూలీలుగా శ్రమ దోపిడి కూలితో రోజు గడిపేస్తున్నారు . ఉబయ గోదావరి జిల్లాల్లో ఉపాధి లేక రాజకీయ కిరాయి కూలీలుగా ఉపాధి పొడుతున్నారు . ఈ తరహా స్వయం ఉపాధి మార్గాల్లో ఆ కులం కానివారు కూడా అద్దె కులాలను భుజాన ఎత్తుకుని కొంతమంది నేతల కోసం రాజకీయ అల్లర్లు సృష్టిస్తున్నారు . కేసులు నమోదు కాబడిన వారు న్యాయస్థానాల్లో అసలు ఆ కులాలకు ఆరోపణలు ఎదుర్కొంటున్న ముద్దాయిలకు ఎటువంటి సంబంధం లేదని , పోలీసులు అక్రమ కేసులు బనాయించారని న్యాయస్థానాలు కేసులు కొట్టేసున్నారు . అనేక కుల సంఘాల ఉద్యమాల్లో ఆ కులాలకు సంబంధం లేనివారు అల్లర్లు సృష్టిస్తు శాంతి భద్రతల సమస్యలకు కారణం అవుతున్నారు . ఆంధ్రప్రదేశ్ - తెలంగాణా రాష్ట్రాల్లో తాత , ముత్తాతల కులాలు వేరుగాను , ఈ తరం వారి వారసుల కులాలు వేరుగాను అసలు కులాలను మరిచిపోయి బ్రతికేస్తున్నారు . ఈ పరిస్థితులకు కారణం ప్రధానంగా ఉపాధి మార్గాలు లేక దారి తప్పి కుల ఉద్యమాలను, అల్లర్లను స్వయం ఉపాధిగా మార్చుకుంటున్నారు . ఒక తరంలో జరిగిన కుల పొరపాట్లు మరో తరం కొనసాగింపే జరుగుతుంది. తప్పును మాత్రం సరిదిద్దలేక పోతున్నారు . కొన్ని తరహా నేరాలు సైతం ఉపాధిగా మారుతుండటం ఈ తరం దురదృష్టంగా బావించాలి . పాలకుల స్వార్థం , కొంతమంది అవినీతి యువత బంగారు భవిష్యత్ ను దోచుకుంటున్నారని , ఒక మెరుగైన మంచి సంస్కరణల తోనే యువతకు మంచి రోజులు వస్తాయని , ఉపాధి మార్గాలు విస్తృతంగా అభివృద్ధి చెందుతాయని ఆయన ధీమా వ్యక్తం చేసారు . తెలంగాణా - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విద్య ముసుగులో కార్పొరేట్ మాఫియా సాశిస్తుందని , ప్రైవేట్ , కార్పొరేట్ విద్యా ప్రాగణాలు అన్ని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నవే ననటంలో ఏ మాత్రం సందేహం లేదు . టాయిలెట్స్ పారిశుధ్యం నుండి శుభ్రమైన త్రాగునీరు కూడా లభించని స్థితిలో విద్యార్థులు కొట్టు మిట్టాడుతున్నారు . విద్యార్థుల సమస్యలు చెప్పుకోవటానికి ఎవరు వుండరు . పరిష్కరించే ప్రభుత్వ యంత్రాంగం అవినీతి ముడుపుల మత్తులో జోగుతున్నారు. స్వేచ్ఛ లేని నిర్బంధ విద్యతో ప్రతి విద్యార్థి ర్యాంకు ల సంఖ్య లతో పోటీ పడుతున్నారు . ప్రపంచంతో పోటీ పడలేని కుత్రిమ విద్యను బట్టి బట్టి ర్యాంకులు సంపాదిస్తు అదే ఉత్తమ విద్య అంటున్నారు . కొన్ని విద్యా సంస్థల్లో విద్యార్థులు బలవంతపు మరణాలకు గురవుతున్నారు . ఎందుకోసం , ఎలా మరణిస్తున్నారో కూడా సరైన కారణాలు వుండవు . విద్యా సంస్థల మాఫియా అవినీతి ముడుపులకు ఫిదా అవుతున్న పోలీస్ యంత్రాంగం విధులు మరిచి పోతున్నారు . ఖాకి యూనిఫామ్ అంటే కాపలా దారుడుగా బ్రతికేయటానికి అలవాటు పడిపోతున్నారు . ఒకరిద్దరు నిజాయితీ అధికారులు వున్నా అవినీతి పాలకుల ముందు నిలవలేక పోతున్నారు . అనేక రాజకీయ ప్రాబల్యాలతో నడుస్తున్న విద్యా సంస్థల్లో కొన్ని వర్గాలుగా విభజించి ప్రోత్సహిస్తున్నది కూడా కొన్ని విద్యా సంస్థల యజమాన్యలే నని ఆయన తీవ్ర ఆరోపణ చేసారు . కొంతమంది యువత కుటుంబ పెద్దలకు ఉపాధి మార్గాలు లేక కొన్ని ప్రాంతాల్లో మత్తు ప్రదార్థాలు రవాణా చేస్తు బిడ్డలను చదివించుకుంటున్నారు . అనేక ప్రాంతాల్లో చదువుకుంటూనే మాదక ద్రవ్యాలను కాలేజీ బ్యాగ్గుల్లోనే సరఫరా చేస్తు కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గిస్తు చదువుకుంటున్నారు . అవినీతి అధికారులు కొన్ని ఘటనల్లో చదువుకునే విద్యార్థులు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్నారు. వారినుండి కూడా ట్రాఫిక్ పోలీసులు, ఆర్ టి ఏ డిపార్ట్మెంట్ వారు లంచాలు తీసుకుని వదిలి పెట్టటం దుర్మార్గమైన చర్య . చదువుకునే విద్యార్థి నుండి లంచం తీసుకుంటే వాడు ఎక్కడి నుండి తెచ్చి లంచం ఇస్తాడు అనే కనీస జ్ఞానం లేకుండా ఈ అవినీతి యంత్రాంగం భూత రాక్షసుల వలే వ్యవస్థకు బారంగా మారుతున్నారు . యువత నేరాలు బాట పట్టడానికి అవినీతి యంత్రాంగం ఒక కారణమైతే , రెండో కారణం ఉపాధి మార్గాలు లేకనే నని గ్రహించాలి . ప్రతి నేర నియంత్రణకు ఒక ప్రభుత్వ శాఖ ఉన్నప్పటికి నేరాలు జరగటానికి కారణం అధికారులు నేరాలను అవినీతితో ప్రోత్సహిస్తుంటుంటే , నేరస్తులు నేర సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నారు . పాలన ముసుగులో నేరాలు , నేరస్తులు , అవినీతి అధికారులు ఒక నేర కూటమి వలే ఐక్యతగా ముందుకు సాగుతున్నారు . నేరాలను కట్టడి చేయాలి అనే చిత్తశుద్ధి గల పాలకులు లేనన్నాళ్ళు , రానన్నాళ్ళు నేరస్తులదే పై చేయిగా ఉంటుంది . ప్రభుత్వ శాఖల అన్ని బోర్డులకు బూజులు దులుపుకునే పనే ప్రభుత్వ విధులు అనే భ్రమలో రిటైర్ అవుతూ పెన్షన్ తీసుకుంటుంటారని అర్పిసి సీనియర్ సెక్యులర్ ఏద్దేవా చేసారు . సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ డి వి రమణమూర్తి , దుద్దే సురేష్, వర్ధనపు శరత్ కుమార్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , వాడపల్లి జ్యోతిష్ , దోషి నిషాంత్ , సుంకర వెంకట భాస్కర రంగారావు , చల్లా సాంబశివరావు, చల్లా వంశీ , అడపా శేషగిరి ,మేకల కిరణ్ , మాసా ప్రవీణ్, నాగూరు అన్నపూర్ణ, బోడపాటి నిర్మల, మాసా శుభాస్ , నాగూరు దుర్గ , గెద్దాడ సుందరి, మాసా రాజేష్ తదితరులు పాల్గొనియున్నారు ..

# మొంధా తుఫాన్ ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది



మంత్రి కొలుసు పార్థసారథి



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐడుగు కృష్ణ అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మొంధా తుఫాన్ నేపథ్యంలో ఎలాంటి వపరిస్థితుల నైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి అన్నారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్ లో జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ తుఫాను వల్ల ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. గత రెండు రోజుల నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుఫాను పరిస్థితులను ఎదుర్కోవడానికి అధికార యంత్రాంగా నికి ఆదేశాలు ఇచ్చారని ఆయన చెప్పారు. తుఫాను కాకినాడకు 580 కిలోమీటర్ల దూరంలో విశాఖపట్నానికి 590 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని ఆయన చెప్పారు. తుఫాను తీవ్రత కోనసీమ ప్రాంతంలో ఎక్కువగా ఉంటుందని ఆ ప్రాంతంలో తీరం దాటుతుందనేవాతావరణం శాఖ అంచనాలు ఉన్నాయని ఆయన చెప్పారు. తుఫాన్ వల్ల ప్రజలు ఇబ్బంది గురికాకుండా సహాయ చర్యలు చేపడానికి ప్రభుత్వం 19 కోట్ల రూపాయలు నిధులను ఇప్పటికే మంజూరు చేయడం జరిగిందని అని చెప్పారు. అవసరమైతే మరిన్ని నిధులను మంజూరు తినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. తుఫాను పరిస్థితులను ఎదుర్కోవడానికి ఎన్. డి.ఆర్.ఎఫ్ బలగాలను,క్విక్ రెస్పాన్స్ బృందాలను ప్రభుత్వం ఇప్పటికే తీరప్రాంత మండలాల కు పంపించడం జరిగిందని ఆయన చెప్పారు. ముంపునకు గురయ్యే ప్రాంతాలలో సహాయ చర్యలు చేపడానికి అవసరమై న పరికరాలను సిద్ధం చేయడం జరిగిందని ఆయన చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన నిత్యవసర సరుకులు సిద్ధం చేయడం జరిగిందని ఆయన చెప్పారు. తుఫాన్ వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా డీజిల్ ఆయిల్, పెట్రోల్ నిల్వలు ఏర్పాటు చేయవలసిందిగా యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. వర్షాల వల్ల విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పాఠశాల లకు విద్యాసంస్థలకు మూడు రోజులు సెలవు దినాలుగా ప్రభుత్వం ప్రకటించింద ని ఆయన చెప్పారు. గ్రామాల్లో ప్రజలకు ప్రతి మూడు గంటలకు ఒకసారి వాతావరణ పరిస్థితులను తెలియజేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో తుఫాను ఎదుర్కోవ దానికి ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. తుఫాను ప్రభావం వల్ల జిల్లాలో రేపటినుండి విస్తారంగా వర్షాలు కురుస్తాయని అలాగే తీరం వెంబడి 100 నుంచి 120 కిలోమీటర్ల మేర ఈదురుగాలులు వీస్తాయని ప్రజలంద రూ సురక్షిత ప్రాంతాల కు వెళ్లాలని ఆయన కోరారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించ దానికి 470 పునరావాస కేంద్రాల ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ పాత్రికేయుల సమావేశంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, తుఫాను పర్యవేక్షణ ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో అధికారులు గైర్హాజరుు ప్రజల ఆగ్రహం



**దేవనకొండ, అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మండల పరిధిలోని జిల్లేడుబుడకల గ్రామపంచాయతీ సచివాలయంలో అధికారుల గైర్హాజరు ప్రజల్లో ఆగ్రహానికి దారితీసింది. ఉదయం 11:30 గంటల వరకూ సచివాలయంలో ఎవరు ఉద్యోగులు విధులకు హాజరుకాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల ఫిర్యాదుల స్వీకరణ, సమస్యల పరిష్కారం వంటి అంశాలకు సచివాలయం ప్రధాన కేంద్రంగా పనిచేయాలి. అయితే, సమయపాలన లేకుండా ఉద్యోగులు ఆలస్యంగా హాజరుకావడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు చెబుతున్నదేమిటంటే ః “సచివాలయానికి వస్తే అధికారులు లేరు. ఎవరినీ కలిసే పరిస్థితి లేదు. మన సమస్యలు చెప్పుకోడానికి ఎవరూ లేరు. ఉదయం 11:30 అవుతున్నా తలుపులు కూడా తెరుచుకోలేదు” అని విసుగ్గా వెల్లడించారు. ప్రభుత్వమే నిర్దేశించిన విధంగా ఉద్యోగులు ఉదయం 10 గంటలకు హాజరై విధులు నిర్వహించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోవడంలేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. గ్రామంలో శానిటేషన్, తాగునీటి సరఫరా, పింఛన్లు, హౌసింగ్ మరియు రేషన్ సంబంధిత విషయాలపై ప్రజలు విచారణ కోసం వస్తున్నా అధికారులు లేకపోవడంతో పనులు నిలిచిపోతున్నాయి. ఇలాంటి నిర్లక్ష్య ధోరణి ప్రజా సేవలను దెబ్బతీస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుని సచివాలయ పనితీరును పర్యవేక్షించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సేవ చేయాల్సిన సచివాలయం తలుపులు మూసి ఉంటే ప్రభుత్వ నిబద్ధతపై ప్రజల్లో అనుమానాలు కలుగుతున్నాయని వారు వ్యాఖ్యానించారు.

# గుండెపోటుతో మలేరియా టెక్నీషియన్ మృతి.

గుండెపోటుతో మలేరియా టెక్నీషియన్ మృతి.

పరామర్శించిన జిల్లా మలేరియా అధికారిణి తులసి.





**కొయ్యూరు, అల్లూరి జిల్లా అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** పాడేరు జిల్లా కొయ్యూరు మండలం శరభన్నపాలెం మలేరియా టెక్నీకల్ సూపర్వైజర్ బి. శ్రీనివాస్ (44) గుండెపోటుతో మృతి చెందారు. ఈ మేరకు సంబధిత ఏఎంఓ నీల కంఠం తెలియజేసారు. కొయ్యూరు మండలం శరభన్నపాలెం యూనిట్ లో పనిచేస్తున్న శ్రీనివాస్ కు మూడు రోజుల క్రితం గుండె నొప్పి రావటంతో విశాఖ లో ప్రవేట్ హాస్పటల్ లో వైద్యం అందించగా అతనీకి నయం కాలేదు. సోమవారం ఉదయం ఆయన మృతి చెందినట్టు ఏఎంఓ నీలకంటం మృతి చెందినట్టు ఆయన తెలిపారు. శ్రీనివాస్ కు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. విషయం తెలిసిన జిల్లా మలేరియా అధికారిణి తులసి, జిల మలేరియా కన్సోంట్ డి. శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నీలకంఠం నాయుడు శ్రీనివాస్ పార్థవ దేహాన్ని పరామర్శించి పుష్ప గుచ్ఛం తో నివాళులు అర్పించారు. రాజేంద్రపాలెం పి హెచ్ సి కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్, హెచ్ వి లు, భూలోక, లక్ష్మి, ఇతర వైద్య సిబ్బంది శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# డా” షేక్ ఇస్మాయిల్ కీ వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్వర్యంలో ఘన సన్మానం




**యర్రగొండపాలెం అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డా” షేక్ ఇస్మాయిల్ ఇటీవల అందుకున్నా అవార్డులను పురస్కరించుకొని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మ రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది నిస్వార్ధంగా సేవ చేస్తున్న ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఇస్మాయిల్ భవిష్యత్తులో మరెన్నో మంచి పనులు చేసి ఉన్నత శిఖరాలను అవరోధించి మంచి అవార్డులను మరెన్నో అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల పోరాట హక్కుల సమితి నియోజవర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాల అంకయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు తెప్పల వెంకటేశ్వర్లు, బోడ్ల మురళి, దేవర గట్టు వెంకటనారాయణ, మరియు సభ్యులు షేక్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

పాండు కరాటే అకాడమీ క్లబ్ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినర్ బాకూరి పాండురాజు




**అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ప్రళయంలా విరుచుకుపడే మొంథా తుఫాన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పాండు కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ కోఫోకన్ కరాటే క్లబ్ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ బాపూరి పాండురాజు పిలుపునిచ్చారు. తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు వీధుని గాలులు వీచే ప్రమాదం ఉన్నందున ప్రాణ ఆస్తి నష్టం సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాలలు కాలేజీ విద్యార్థిలు పట్ల యాజమాన్యాలు తల్లిదండ్రులు తగిన జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పోలీస్ శాఖ ఇచ్చిన సూచనలను కచ్చితంగా పాటించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రయాణికులు ప్రయాణాలను రద్దు చేసుకోవాలని అలాగే వాగులు కాలువలు పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున ఈనెల 28, 29 తేదీల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని బాపూరు పాండురాజు కోరారు.

# కార్తీక మాసంలో గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ అక్టోబర్ 27):** లంపకలోవ గ్రామం లో కార్తీక మాసాన్ని పరిష్కరించుకొని గ్రామస్తులు సహకారంతో లక్ష బిల్వార్చన పూజ కార్యక్రమంలో భారీ ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు మహిళలు పాల్గొన్నారు. గణపతి హోమం ప్రారంభమై అయ్యప్ప స్వామికి అభిషేకాలు గ్రామంలో మహిళలు కలశాలతో గ్రామంలో వర్షం సైతం లెక్కచేయకుండా ఊరేగింపులో పాల్గొని దేవాలయాల్లో దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.

# అత్యవసర పరిస్థితుల్లోనే ప్రజలు బయటకు రావాలి

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

**ప్రత్తిపాడు అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాన్ వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తీవ్ర తుఫాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలు భారీ వర్షాల బారిన పడనున్నాయనీ రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రైతులకు అండగా ఉండాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని కోరారు. రైతులు పొలాల లోకి వెళ్ళేటప్పుడు విద్యుత్ స్తంభాలు, వైర్ల పట్ల మరింత జాగ్రత్త వహించాలని, ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపోయినా వాటిని ముట్టుకోకుండా స్థానిక విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. రైతులు పొలాల్లో చెట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్నారు. వ్యవసాయ రంగానికి ఇది తీవ్ర ప్రభావం చూపబోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఆర్డీవో గ్లోరియా పునరావాస కేంద్రాలను పరిశీలనా

ఆర్డిఓ గ్లోరియా తాసిల్దార్ వెంకటేశ్వరరావు

ఎంపీడీవో సిహెచ్ శేఖర్ ఆర్ ఐ శ్రీనివాసరావు బవజి







**పిట్టలవాని పాలెం అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో బాపట్ల నియోజకవర్గంలోని పిట్టల వాని పాలెం కర్లపాలెం బాపట్ల మండలాల్లోని సచివాలయాల్లో ముందస్తు ఏర్పాట్లు ఆర్డీవో గ్లోరియా పరిశీలించారు. సోమవారం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్డిఓ గ్లోరియా పిట్టల వాని పాలెం మండలం చందోలు గ్రామం నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాలను ఆర్డిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నియోజకవర్గంలోని బాపట్ల కర్లపాలెం పిట్టలవానిపాలెం మూడు మండలాల్లో గ్రామ సచివాలయాల పరిధిలో తుఫాను ఎదుర్కొనేందుకు సామాగ్రి, సిబ్బంది అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించడం జరిగిందన్నారు. అనుకోని సంఘటనలో విద్యుత్ స్తంభాలు, చెట్లు పడిపోవటం, వంటి చర్యలను ఎదుర్కొనేందుకు జెసిబి, నూతన విద్యుత్ స్తంభాలు, టార్చ్ లైట్ లు, రైన్ కోట్ లు లైఫ్ జాకెట్స్ అన్ని సిద్ధం చేసి ఉంచడం జరిగిందన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలను, గర్భిణీలను, బాలింతలను పునరావస కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా చెరువు గట్టుపై నివాసముంటున్న ప్రజలను, ఎస్ టి కాలనీ ప్రజలను, పూరి గుడిసెల్లో నివాసముండే వారిని పునరావస కేంద్రాలకు తరలించి వారికి త్రాగునీరు ఆహారం ఔషధాలు అన్ని వస్తువులు కల్పించే విధంగా క్షేత్రస్థాయి అధికారులను నియమించడం జరిగిందన్నారు. మూడు మండలాలలో అన్ని ఏర్పాట్లు చేసుకొని సిద్ధంగా ఉన్నామని గ్లోరియా తెలిపారు. వీరి వెంట తహసిల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సిహెచ్ శేఖర్, ఆర్ ఐ కర్రీ శ్రీనివాసరావు వీఆర్వోలు జ్యోతి అరుణ వీర నాయుడు పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కబడ్డీ పోటీల్లో జిల్లా స్థాయికి నోవి స్కూల్ విద్యార్థి ఎంపిక



**తుగ్గలి అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండలో జరిగినటువంటి డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలలో అండర్ 14 క్రీడల లో భాగంగా తుగ్గలి నోవి హై స్కూల్ నందు ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి బి శివకేశవ కబడ్డీ పోటీలలో విజయం సాధించారు. అందులో భాగంగానే శివ కేశవ జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగిందని నోవి స్కూల్ హెచ్ ఎం తిప్పయ్య తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్ల స్కూల్ పీఈటి ఇమ్రాన్ భాష ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభినందించారు. అలాగే జిల్లా స్థయిలో కూడా విజయం సాధించాలని కోరారు.

# విద్యార్థులకు రిటైన్ పై అవగాహన




**యర్రగొండపాలెం అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** పెద్దారవీడు మండలంలోని ఓబులక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా రిటైన్ పై అవగాహన నిర్వహించారు. సోమవారం మార్కాపురంలోని కమలా షాపింగ్ మాల్ లో విద్యార్థిని విద్యార్థులకు ఒకేషనల్ ట్రైలర్ గ్రంథిశిల పరమేశ్వరి రిటైన్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రంథిశిల పరమేశ్వరి ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం కోటేశ్వరరావు,ఒకేషనల్ ట్రైనర్స్ గ్రంథిశిల పరమేశ్వరి ఈది బంగారు బాబు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 28-10-2025

# మొంథా తీవ్రత దృష్ట్యా, ప్రజాజీవనానికి ఇబ్బందులు లేకుండా చూడండి : మాజీమంత్రి ప్రత్తిపాటి

వ్యవసాయ, రెవెన్యూ, విద్యుత్, మున్సిపల్ విభాగాలు సమన్వయంతో పనిచేసి, నష్టనివారణ చర్యలు చేపట్టాలి.

తుఫాను ధాటికి దెబ్బతిన్న పంటల నష్టపరిహారం సమగ్రంగా పూర్తిచేసి, రైతులకు వెంటనే సాయం అందేలా చూడాలి.

అధికారులకు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి దిశానిర్దేశం



**చిలకలూరిపేట అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** 'మొంథా' వాయుగుండం తీవ్రత దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎదురయ్యే సమస్యల్ని ముందే గ్రహించి పరిష్కరించాలని, వ్యవసాయ, రెవెన్యూ, విద్యుత్ విభాగాల సమన్వయంతో పనిచేసి, ప్రజాజీవనానికి ఇబ్బంది లేకుండా చూడాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అధికారులకు సూచించారు.

**ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి**

రాష్ట్రంపై వాయుగుండం ప్రభావం అధికంగా ఉండే అవకాశాలున్నందున కూటమి ప్రభుత్వం ఇప్పటికే సమగ్ర చర్యలు చేపట్టిందని, తుపాను ఎఫెక్ట్ అధికంగా ఉండే జిల్లాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేకాధికారులను నియమించి, ఆర్టీజీఎస్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో నియోజవకర్గంతో పాటు పల్నాడు జిల్లాపై తుపాను ప్రభావాన్ని అంచనా వేస్తూ, అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించి, భోజన.. వసతి ఏర్పాట్లు చేయాలని, ముందు జాగ్రత్తగా ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా మూసివేయాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలోని వాగులు పొంగి రాకపోకలకు అంతరాయం ఏర్పడి ప్రమాదాలకు అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు ప్రయాణాలకు దూరంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. తుపాను ధాటికి నేలకొరిగే ఉద్యాన, వాణిజ్య పంటల నష్టపరిహార అంచనాలపై వ్యవసాయ సిబ్బంది వేగంగా స్పందించాలని ప్రత్తిపాటి ఆదేశించారు. రైతులకు సకాలంలో ప్రభుత్వ పరిహారం అందిస్తే, వారికి మేలు కలుగుతుందన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, గాలికి నేలకొరికే అవకాశమున్న స్తంభాలను వెంటనే తొలగించి, కొత్తవి ఏర్పాటు చేయాలని, విద్యుత్ తీగలకు సమీపంగా ఉండే చెట్లను, కొమ్మలను తొలగించాలని ఆయన సూచించారు. పట్టణ శివారు ప్రాంతాల్లో నీరు నిలవకుండా, వర్షపు నీరు ఎప్పటికప్పుడు వెళ్లిపోయేలా మున్సిపల్ సిబ్బంది డ్రైనేజ్ లను శుభ్రం చేయాలన్నారు. ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని, తుఫాను తీవ్రత తగ్గి, వాతావరణం చక్కబడే వరకు ఇళ్లలోనే ఉండాలని ప్రత్తిపాటి సూచించారు.

## ప్రహరీ గోడ లేక భద్రతా లేమి ప్రభుత్వ ఆస్తులపై ఆకతాయిల రాజ్యం



**దేవనకొండ, అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** ప్రజల సేవ కోసం ప్రభుత్వం నిర్మించిన సచివాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (హాస్పిటళ్లు) ఇప్పుడు ఆకతాయిల అడ్డాగా మారుతున్నాయి. రాత్రి వేళల్లో గుర్తు తెలియని వ్యక్తులు అక్కడికి చేరుకొని, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. ఇటీవల సచివాలయం మెట్లకు, గ్రిల్స్‌కి నష్టం కలిగించడం స్థానికుల ఆగ్రహానికి కారణమైంది. ఇంతలో సచివాలయం మరియు హాస్పిటల్ ప్రాంగణం చుట్టుపక్కల మలవిసర్జన చేయడం, మందు తాగి సీసాలు అక్కడే పడేయడం సాధారణంగా మారిపోయింది. ప్రజలు, ఉద్యోగులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. ముఖ్యంగా ప్రహరీ గోడ లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో ఎవరికీ అడ్డుకులేకుండా ఆకతాయిలు ప్రవేశిస్తున్నారు. దీనివల్ల భద్రతా లోపం పెరిగి, ప్రభుత్వ ఆస్తులు నిర్లక్ష్యంగా ధ్వంసమవుతున్నాయి. స్థానికులు మాట్లాడుతూ, "ప్రభుత్వం కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన భవనాలు ఇలా నాశనమవుతుండడం విచారకరం. వెంటనే ప్రహరీ గోడ నిర్మించి, భద్రతా సిబ్బంది నియమించాలి" అని విజ్ఞప్తి చేశారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకుని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సచివాలయ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది కూడా భయాందోళనలో ఉన్నారు. భవిష్యత్తులో పెద్ద నష్టం జరగకముందే ప్రభుత్వం, స్థానిక పంచాయతీ ఈ అంశంపై దృష్టి సారించాలని ప్రజల అభిప్రాయం.

## ఆంధ్రా శబరిమలైలో మహా కోటి బిల్వార్చన

వెంకటేశ్వర స్వామి, శివుడు, హనుమంతుడు విగ్రహాలు ప్రారంభోత్సవం

చైర్మన్ కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి



**శంఖవరం, అక్టోబర్ 27, (అఖండభూమి న్యూస్).** మండలంలో గల సిద్ధివారిపాలెం గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా పిలవబడుతున్న ఆంద్రా శబరిమలై లో ఈనెల 30వ తేదీ నుండి నవంబర్ 18 వ తేదీ వరకు మహా కోటి బిల్వార్చన పూజా కార్యక్రమం జరుగుతుందని ఆలయ చైర్మన్ కుసుమంచి శ్రీనివాసరావు గురుస్వామి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 30వ తేదీన గురువారం ఉదయం ఏడు గంటలకు పర్వత సుభాష్ గురు స్వామి, చంటిబాబు గురుస్వామి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలనతో బృహత్ర కార్యక్రమం మొదలవుతుందని తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం మహా కోటి బిల్వార్చన పూజా కార్యక్రమంలో భాగంగా గొంది కొత్త పల్లి గ్రామానికి చెందిన కోన బాబి, బ్యాండ్ శ్రీను, స్వాములతో ఆలయ 18 మెట్లకు తొలి హారతి ఇవ్వడం జరుగుతుందన్నారు. సాయంత్రం 4గంటలకు ఆంధ్ర శబరిమల కొండపై నెలకొల్పిన వెంకటేశ్వర స్వామి, పరమేశ్వరుడు, హనుమంతుడు విగ్రహాలను ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని శంఖవరం గ్రామానికి చెందిన బోండా నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు బహూకరించారని తెలిపారు. ఆంధ్ర శబరిమల లో నిర్వహించే మహా కోటి బిల్వార్చన పూజా కార్యక్రమానికి భక్తులు, స్వాములు హాజరై స్వామి ఆశీస్సులు పొందాలని శ్రీనివాసరావు గురుస్వామి కోరారు.

## వెర్రి గడ్డలో పూడికను తొలగించిన నాతవరం మండల అధికారులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 27 అఖండ భూమి న్యూస్ :** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల గన్నవరం మెట్ట సమీపంలో గల ఉప్పరగూడెం వద్ద గల వెర్రి గడ్డ తుని నర్సీపట్నం ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు కింద నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న చెత్త రెండు తాటి దుంగ లను తుఫాన్ కారణంగా సోమవారం నాతవరం మండల ప్రత్యేక అధికారిని మంగ వేణి ఆర్ అండ్ బి జెఈ సహాయంతో జెసిబి తో కల్వర్టు క్రింద గల చెత్తను తొలగించి వరద ప్రవాహానికి ఏ విధమైన ఇబ్బంది లేకుండా శుభ్రపరచి రాకపోకలకు ఆటంకం లేకుండా అధికారులు శుభ్రం చేయించారు ఈ కార్యక్రమంలో నాతవరం మండలం తాసిల్దార్ ఏ వేణుగోపాల్ ఎంపీడీవో ఎంఎస్ శ్రీనివాస్ నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన..మాజీ మంత్రి సురేష్



**యర్రగొండపాలెం అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మాజీ రేషన్ డీలర్ షేక్ ఖాసిం పీరా కుమార్తె వివాహం రిసెప్షన్ కార్యక్రమం సోమవారం యర్రగొండపాలెం పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం మాజీ శాసనసభ్యులు కెపి కొండారెడ్డి,వైసిపి మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, వైసీపీ సీనియర్ నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి, షేక్ షాబీర్ భాష, షేక్ మజీద్, దుగ్గుల కాశిరెడ్డి, అఖిల్ భాష, షేక్ ఖాసిం బాషా, షేక్ మాలిక్, షేక్ ఖాసిం, ఒంగోలు సుబ్బారెడ్డి, కందూరి గురు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లోనే ప్రజలు బయటకు రావాలి





**చెరుకుపల్లి అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోనే కావూరు గ్రామంలో మోంథా తుఫాన్ వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ చెల్లి జ్యోతి రవికుమార్ అన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన మోంథా తీవ్ర తుఫాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలు భారీ వర్షాల బారిన పడనున్నాయనీ రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రైతులకు అండగా ఉండాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని కోరారు. రైతులు పొలాల లోకి వెళ్ళేటప్పుడు విద్యుత్ స్తంభాలు, వైర్ల పట్ల మరింత జాగ్రత్త వహించాలని, ఎక్కడై నా విద్యుత్ తీగలు తెగిపోయినా వాటిని ముట్టుకోకుండా స్థానిక విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. రైతులు పొలాల్లో చెట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్నారు. వ్యవసాయ రంగానికి ఇది తీవ్ర ప్రభావం చూపబోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం దోగేంద్ర విఆర్ఓ ఎం శివకుమార్ సచివాలయ సిబ్బంది మరియు అంగన్వాడి ఆశ ఆరోగ్య కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు సుఖవాసి వాసు మాస్టారు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసరావు బర్మా ప్రభాకర్ రావు పాల్గొని తుఫాను బాధితులను పునరావాస కేంద్రం మనకు తరలించి వారికి భోజన ఏర్పాట్లు చేయటమైనది

## మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి ని సన్మానించిన ఏ మల్లవరం వైసిపి నాయకులు



**రౌతులపూడి (అఖండభూమి న్యూస్ అక్టోబర్ 27):** రాష్ట్ర అంగన్వాడి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గాఎన్నికైన మల్లవరం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారిని వైయస్సార్సీపి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి కాకి నానిఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాకి నాని మాట్లాడుతూ మా గ్రామ ఆడపడుచుకు ఎమ్మెల్సీ చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నాని అన్నారు. వైయస్సార్సీపి రాష్ట్ర అంగన్వాడి విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్ని కావడం మా గ్రామానికి చాలా గర్వకారణం నాని అన్నారు. లక్ష్మీ శివకుమారి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి కి రాష్ట్ర వైసీపీ పార్టీ పి. ఏ.సి . సభ్యులు ముద్రగడపద్మనాభం కి ప్రత్తిపాడునియోజక వర్గ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పార్టీ అభివృద్ధి దిశగా తీసుకు వెళ్తానని లక్ష్మీ శివకుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ మల్లవరం మాజీ సర్పంచ్ నాకిరెడ్డి అప్పలనాయుడు, రౌతులపూడి మండల సోషల్ మీడియా కన్వీనర్ బొడ్డు నాని, మండల కమిటీ సభ్యులు భీమిరెడ్డి రామకృష్ణ, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ నాగిరెడ్డి గోవిందు మరియు రౌతులపూడి మండల వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముంచుకొస్తున్న తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి

బిజెపి పాడేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మంగతల్లి



**కొయ్యూరు అల్లూరు జిల్లా అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో ముంచుకొస్తున్న తుఫాన్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పాడేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, మచ్చల మంగతల్లి, బిజెపి కొయ్యూరు మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్ ప్రజలకు సూచించారు. మొంథా తుఫాన్ ప్రభావం తెలుగు రాష్ట్రాలతో పాటు కోస్తాంధ్ర జిల్లాల్లో తీవ్రతరంగా ఉండనున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ప్రస్తుతం సమీప కాకినాడ జిల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అల్లూరి జిల్లా వ్యాప్తంగా కూడా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. కావున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. అత్యవసర సమయాల్లో తప్పితే ఇళ్ళను వీడి బయటకు రావద్దని తెలియపరిచారు. మన్యంలో వర్షంతో పాటు పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున చెట్లు స్తంభాలు టవర్స్ వంటి వాటి కింద ఉండరాదని తెలిపారు. తుఫాన్ ముందస్తు చర్యల్లో భాగంగా కోస్తాంధ్ర పలు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించిన నేపథ్యంలో విద్యార్థులు జాగ్రత్త వహించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో కొండ వాగులు ఉధృతంగా ప్రవహించే ప్రమాదం ఉన్నందున వాగుల్లోకి ఎవరూ దిగరాదని తెలిపారు. రెవెన్యూ పోలీస్ అధికారుల సూచనలను పాటిస్తూ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు.

## మొంథా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- అలమండ సత్యవతి సత్యవతి



**ఏలేశ్వరం, అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారుల సూచనలు తప్పక పాటించాలని ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య అన్నారు. తుఫాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని,ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు తెలిపారన్నారు. ముఖ్యంగా ఏలేశ్వరం నగర పంచాయతీలో అత్యవసరమైతే తప్ప తుఫాన్ సమయంలో ప్రజలు బయట తిరగొద్దని చైర్మన్ సత్యవతి చలమయ్య కోరారు. ఏలేరు జలాశయం నుండి తుఫాన్ కారణంగా ఏలేరు కాలువ ద్వారా ఇప్పటికకే సుమారు 5వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని అన్నారు. ఈ తరుణంలో అప్పన్నపాలెం బ్రిడ్జి వద్ద ప్రమాదకర పరిస్థితి తలెత్తుతుందని,సమీప ప్రజలందరూ కృంగిన బ్రిడ్జి వద్దకు వెళ్ళకుండా జాగ్రత్త వహించాలని కోరారు. తుఫాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని,భారీ నుంచి అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిక జారీ నేపథ్యంలో జాగ్రత్త వహించాలన్నారు. ఏలేశ్వరం నగర పంచాయతీ ప్రాంతాలలో ప్రజలందరూ తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు వహించాలని ఈ సందర్భంగా కోరారు.

## తుఫాన్ హెచ్చరికకు దండోరా

నాతవరం గ్రామంలో



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** తుఫాను కారణంగా నాతవరం గ్రామంలో స్థానిక రెవెన్యూ అధికారి లు తుపాను పై అప్రమత్తం గా ఉండాలని నెపంతో స్థానిక వీఆర్ఏ లోవరాజు గ్రామం అంతా తిరిగి దండోరా వేసి ప్రజలకు తుఫాను గురించి వివరిస్తూ ప్రజలు బయటకు రావద్దని ఇళ్లలోనే ఉండాలని గ్రామాల్లో గల గడ్డ వాగుల్లో పశువులను కడగడానికి తుఫాను కారణంగా వెళ్ళవద్దని రైతులుమకాం వద్దనే పశువులను శుభ్రం చేసుకోవాలని రానున్న మూడు రోజులు విపరీతమైన గాలులు వేస్తూ చెట్లు విరిగి ప్రమాదం జరిగే విధంగా ఈ తుఫాను ఉంటుందని విద్యుత్తు స్తంభాలు వర్షం వలన నాని ప్రమాదం పొర్టీల్లే విధంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ గమనించి సరి అయిన జాగ్రత్తలు తీసుకొని ఎల్ల వద్దనే ఉండాలని గ్రామంలో ప్రతి వీధి వీధికి తిరిగి దండాలు వేయడం జరిగింది

# నవంబర్ 8న జరిగే సిఐటియు జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయండి



కార్మిక వర్గానికి పిలుపునిచ్చిన సిఐటియు నాయకులు....

**భువనగిరి అక్టోబర్ 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో నవంబర్ 8న జరిగే సిఐటియు జిల్లా మహాసభలకు జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, కార్యదర్శి కల్లూరి మల్లేశంలు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సోమవారం నాడు జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీను అధ్యక్షతన జరగగా వారు ముఖ్య అతిథులుగా హాజరై సిఐటియు జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామన్నపేటలో జరిగే జిల్లా మహాసభలకు జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేయబడిన 400 మంది కార్మిక ప్రతినిధులు పాల్గొని, జిల్లాలోని కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై కులంకుశంగా చర్చించి, భవిష్యత్తు ఉద్యమ రూపకల్పన రూపొందించి, ముందుకు సాగుతామని చెప్పారు. ఈ మహాసభకు సిఐటియు జాతీయ, రాష్ట్ర నాయకత్వం పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రసంగిస్తారని చెప్పారు. ఐక్యత, పోరాటం నినాదంతో ఆవిర్భవించిన సిఐటియు అనునిత్యం కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ, కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక సంఘంగా కార్మిక వర్గం మద్దతు పొందిందని అన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లగా తీసుకువచ్చి, కార్మిక హక్కులను సజీవ సమాధి చేసేందుకు కుట్రలు చేస్తున్నదని మండిపడ్డారు. ఎనిమిది గంటల కార్మికుల శ్రమ కాలాన్ని 12 గంటలకు పెంచుతూ, కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు నూతనంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్లలో పొందుపరిచారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలకు మద్దతుగా జీవో నెంబర్ 282 తీసుకువచ్చి పది గంటలకు పనిచేయాలని కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చేందుకు సిద్ధం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికులను ఐక్య పోరాటాలకు సిద్ధం చేసేందుకు సిఐటియు నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. కార్మికుల సమస్యలను చర్చించి, భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేసేందుకు నవంబర్ 8న రామన్నపేట లో జరిగే సిఐటియు జిల్లా మహాసభల విజయవంతం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా వారు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు సిహెచ్ మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజు, కుమారస్వామి, చంద్రమౌళి, కర్రె సిద్దయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు కుంభంపాటి రమేష్, కృష్ణ, కోశాధికారి, ఎం ప్రసాద్, నాయకులు ఉపేందర్, మహేష్, యాదగిరి, రవి, రమేష్, శేఖర్, కనకరాజు, నవీన్, తదితరులు పాల్గొన్నారు....

# మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడడమే దేశ ప్రజల ప్రధాన కర్తవ్యం

**అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలంలో దేశానికి, ప్రజలకు మొత్తానికి మొత్తం తీవ్ర నష్టాన్ని కలిగించే విధంగా పాలనను కొనసాగిస్తూ వస్తుంది. ఈ కాలంలో ఎన్నో ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసింది. అందులో ప్రధానంగా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను ప్రజలు ఊహించని విధంగా ప్రతి వారానికి ఒకసారి, రోజు విడిచి రోజు పెంచడంతో ప్రజలపై ముఖ్యంగా సామాన్య,మద్యతరగతి, పేద ప్రజలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా భరించలేని, మోయలేని ఆర్థికభారం పడింది. ప్రతి నిత్యావసర వస్తువు పై ధరల ప్రభావం పడింది. ఫలితంగా ప్రజల కష్టార్జితం మొత్తం పెంచిన అన్ని రకాల ధరల రూపంలోని (కేంద్ర ప్రభుత్వం) మోడీ ప్రభుత్వం దోచుకుంటున్నది. పెట్రోల్, డీజిల్ , గ్యాస్ ధరల భారం ఇలా ఉండగా ప్రజలను ఇంకా ఇంకా బాధించాలని, ధరల భారాన్ని మోపాలనే ఉద్దేశ్యంతో జీ ఎస్ ఎస్టీ(గూడ్స్ సర్వీస్ టాక్స్)పేరుతో పరోక్ష పన్నును ప్రతి చిన్న వస్తువు నుంచి పెద్ద వస్తువుపై పెద్ద ఎత్తున పెంచింది (మోడీ) బీ జే పీ కేంద్ర ప్రభుత్వ ధరల భారంతో ప్రజలు విసిగి వేసారి పోయారు. ఆర్థికంగా, మానసికంగాప్రజలు తీవ్రంగా కృంగిపోయారు. (అక్టోబర్ 26 న)బ్రేకింగ్ న్యూస్ లో మోడీ ప్రభుత్వం ఎల్ఐసి ఆదాయం నుంచి కోట్లాది రూపాయలను అదానీ,అంబానీ లకు బాండ్ లు, షేర్ల రూపంలో కట్టబెట్టడం జరిగిందనే విషయం దేశవ్యాప్తంగా చక్కర్లు కొట్టింది. ఎల్ఐసి ఎప్పుడైనా కుప్పకూలి పోవచ్చని ప్రైవేట్ పరం చేయడం జరగవచ్చనే వార్తలను ప్రజలు చూసి, భయభ్రాంతులకు గురయ్యారు. (మోడీ) బీ జే పీ కేంద్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనాల కోసం లేదని ప్రజలు దాచుకున్న ఎల్ఐసి ఆదాయాన్ని హారతి కర్పూరం ల అదానీ లకు అప్పజెప్పడంతో దేశంలోని ప్రజలకన్న కార్పొరేట్ సంస్థల పట్ల ఉన్న ప్రేమను ఈ విషయం ద్వారా తేటతెల్లం అయింది. ప్రజలు దాచుకున్న కోట్లాది రూపాయల ఎల్ఐసి డబ్బులను అదానీలకు ఇవ్వడంఎంత దుర్మార్గం. .ప్రజల జీవితాలను ,భవిష్యత్ ను అంధకారం చేయడంగా భావించవచ్చును. ఖనిజాలను శుద్ధిచేస్తే విలువైన సంపద ఎలా వస్తుందో, ప్రజలు తమ రక్తాన్ని ధారపోసి కోట్లాది రూపాయల విలువైన సంపదను, అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నెలకొల్పారు.వరుసగా మూడు సార్లు అధికారంలోకి వచ్చిన (బీజేపీ) మోడీ ప్రభుత్వం దేశ సంపదను,ప్రభుత్వ రంగ సంస్థలను అన్నింటినీ బడా కార్పోరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తుంది..ఒక్క ఎల్ఐసి నే కాకుండా ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలు అయిన రైల్వే ను, అందులో రైల్ రూట్లను ప్రైవేట్ వాళ్లకు అప్పజెప్పడం జరిగింది. అంతే కాదు, బీ ఎస్ ఎన్ ఎల్, నౌకా యానం (ఓడరేవులు), విమాన యానం, రక్షణ రంగం, టెలికాం, విశాఖ ఉక్కు కర్మాగారం లాంటి తదితర ప్రజల ఆస్తులైన ప్రభుత్వ రంగ సంస్థలను ఏ ఒక్కటీ కూడా వదిలి పెట్టకుండా ప్రభుత్వ(ప్రజల)ఆదీనంలో లేకుండా చేయడమే బీ జే పీ విధానం అని అనేక సందర్భాలలో రుజువు అవుతున్నాయి. కరోనా కష్ట కాలంలో దేశ ప్రజలు నానా తిప్పలు పడినా పట్టించుకోని మోడీ ప్రభుత్వం ముఖ్యంగా వలస కార్మికులు అరిగోసపడుతుంటే కనీసం కనికరం లేకుండా కళ్ళప్పగించి చూసిందే తప్ప పట్టించుకోలేదు అనేది దేశంలోని ప్రజలందరికీ తెలిసిందే, వలస కార్మికులు .వారి స్వంత ఊర్లకు, రాష్ట్రాలకు పోవడానికి రవాణా సౌకర్యాన్ని సైతం బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు.ఎలాంటి పరిస్థితులలో దిక్కుతోచని వలస కార్మికులు కాలినడకన కిలోమీటర్లు నడిచి, సంకన పిల్లలు,నెత్తిన మూటలు,ఆకలి కేకలతో అల్లాడుతూ నడుస్తున్న క్రమంలో అనేక మంది పిల్లలు,వృద్దులు దారిలోనే తినడానికి తిండి , రగడానికి నీరు లేక అనేక మంది చనిపోయారు. తమ గమ్యాన్ని చేరేందుకు వలస కార్మికులు చేసిన ప్రయత్నాన్ని మనసున్న ప్రతి ఒక్కరిని కదిలించినప్పటికీ నరేంద్ర మోడి మాత్రం కనీసం స్పందించక పోవడం దురదృష్ట కారం. వలస కార్మికులు పడాల్సిన బాధలు పడ్డాక కొన్ని రైళ్ళను కంటి తుడుపు చర్యగా వేశారు.ఇదే కరోన సమయంలో బడా కార్పోరేట్ సంస్థల అధిపతులకు మోడీ ప్రభుత్వం వేల కోట్ల రూపాయల అప్పలను రద్దు చేసింది. అనేక రాయితీలిచ్చింది రక్షించింది. కానీ సామాన్య, మద్యతరగతి, పేదలు, కష్టజీవులు, కార్మికులు, వలస కార్మికుల పట్ల కఠినంగా వ్యవహరించింది..ఈ కాలంలోనే బీ జే పీ మోడీ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం అని చెప్పి మూడు రైతు చట్టాలను ముందుకు తెచ్చింది.తీరా ఈ చట్టాలను రైతు సంఘాలు,రైతు నాయకులు పరిశీలించగా ఈ చట్టాలు రైతుకు ఉరితాళ్ళని తేలడంతో రైతులు దేశ వ్యాపితంగా ముఖ్యంగా పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ లాంటి తదితర రాష్ట్రాల రైతులు డిల్లీ సరిహద్దులలో నెలల తరబడి పెద్ద ఎత్తున ఉద్యమించారు. 7 వందలకు పైగా రైతులు ఈ ఉద్యమంలో చనిపోయారు. రైతుల ఉద్యమాన్ని అణచివేసేందుకు చేసిన ప్రయత్నాలు పలించకపోవడంతో రైతుల పోరాటానికి తలొగ్గిన మోడీ ప్రభుత్వం ఆ రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయకతప్పలేదు. .కానీ, మళ్లీ ఏదో రకంగా చాపకింద నీరులాగ ఆ చట్టాలను అమలు చేయడానికి పూనుకుంటుంది.కరోన కల్లోలిత కాలంలోనే కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న సుమారు 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను (కార్మికులకు ఎంతో కొంత మేరకు ఉపయోగపడేవి) పూర్తిగా రద్దు చేసి 4 లేబర్ కోడ్ లుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు తెచ్చింది. ఈ చట్టాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఐక్యంగా, విడివిడిగా చేయాల్సినన్ని ఉద్యమాలు చేశాయి. మోడీ ప్రభుత్వం ఏమాత్రం వెనక్కి పోవడంలేదు. రైతు చట్టాలు, కార్మిక 4 లేబర్ కోడ్ లను (మోడీ) బీ జే పీ ప్రభుత్వం అమలు చేయడానికి రంగం సిద్ధం చేసింది. బీ జే పీ పాలిత రాష్ట్రాలలో ఇవి ఇప్పటికే అమలవుతున్నాయి. బీ జే పీ కి ప్రజల ప్రయోజనాల కంటే మత రాజకీయాలపై మక్కువ ఎక్కువ. బడా కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేయడమే బీ జే పీ ప్రదమా లక్ష్యం. మతం వేరు మతతత్వం వేరు. మతం ఎవరి ఇష్టా ఇష్టాలపై ఆధారపడి ఉంటుంది.కానీ బీ జే పీ నేడు మతాన్ని రాజకీయాలకు వాడుకుంటుంది.బీ జే పీ మతాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దుతుంది. బీ జే పీ అనుసరిస్తున్న,అమలు చేస్తున్న మతతత్వం నేడు మతంపై అధిపత్యం చేస్తుంది. పలాన మతాన్నే స్వీకరించాలని కమాండ్ చేస్తుంది. మతతత్వం ప్రజల అభీష్టాలకు అనుగుణంగా వ్యవహరించదు. అంతే కాద, మతతత్వం మానవత్వాన్ని మంటగలుపుతుంది. మారణహోమాన్ని సృష్టిస్తుంది. మతోన్మాదం మానవ జాతిని విచ్ఛిన్నం చేస్తుంది. విభజించి పాలిస్తుంది. దేశాన్ని రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ దేశాన్ని మత రాజ్యంగా ఏర్పాటుచేయాలని కుట్రలు చేస్తుంది. మనువాద సిద్ధాంతానికి అనుగుణమైన రాజ్యాంగాన్ని తేవాలని చూస్తుంది. ఈ విధానం ప్రజలకు అత్యంత ప్రమాదకరం. జాతి విచ్ఛిన్నతకు దారితీస్తుంది. ప్రజా ప్రయోజనాలకు ఏమాత్రం ఉపయోగపడిని మనువాద రాజ్యాంగం దేశ వినాశనానికి ఎక్కువ నష్టాన్ని తెస్తుంది. బీ జే పీ మతం పేరుతో ప్రజలను విభజించి పాలించే ప్రజా వ్యతిరేక సిద్ధాంతాన్ని వ్యతిరేకించాలి. నిరసించాలి. మతోన్మాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా కలిసి వచ్చే శక్తులు, వ్యక్తులు, సంఘాలు, రంగాలు, సంస్థలు, రాజకీయ పార్టీలు పోరాడాలి. ఇది ప్రజల ఏకైక కర్తవ్యంగా ఉండాలి.....

# అధికారులతో కుమ్మక్కై ధాన్యం కొనని రైస్ మిల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి,..



జిల్లా అధికారులు రైస్ మిల్లుల లైసెన్స్ ను రద్దు చేయాలి..

రైతులపై లాఠీచార్జికి ప్ర యత్నించిన పోలీసులను సస్పెండ్ చేయాలి..

సిపిఎం జిల్లా కార్యదర్శి : చంద్రశేఖర్..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** అధికారులతో కుమ్మక్కైన రైస్ మిల్ యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం సిపిఎం పార్టీ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ. కామారెడ్డి జిల్లాలో రైస్ మిల్ యాజమాన్యాలు మండలం నుండి జిల్లా స్థాయి వరకు అధికారులతోని కుమ్మక్కై రేయింబవళ్లు రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఏసీ రూముల్లో కూర్చుని ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని అన్నారు. ఒకపక్క జిల్లాలో అకాల వర్షానికి పంటలు నష్టం జరిగి ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి నష్టపరిహారం అందకపోగా రైస్ మిల్ యాజమాన్యాలు అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని దానికి అధ్యక్షుడుగా ఉన్న రాజేంద్రప్రసాద్ జిల్లా అధికారులను మా దగ్గర ముడుపులు తీసుకుని మాకు సహకారం ఉండాలని ఒత్తిడి చేయడంతో అధికారులు రైస్ మిల్ యాజమాన్యాలకు అనుకూలంగా పనిచేస్తున్నారని విమర్శించారు. నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ఆందోళన చేస్తే అక్కడ ఉన్న రైస్ మిల్ యాజమాన్యాలు మేం కొనుగోలు చేయమని, మీకు దిక్కున చోట చెప్పుకోమని బ్లాక్ మెయిల్ చేశారని ఆరోపించారు. దిక్కుతోచని రైతులు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించడం జరిగిందని అక్కడికి చేరుకున్న పోలీసులు సమస్యను పరిష్కరించకుండా అధికారులను పిలిపించకుండా వారిపై లాఠీచార్జికి ప్రయత్నించారని విమర్శించారు. పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ స్పందించి పరిష్కరించాలని లేకపోతే రైతులతో కలిసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల ఇండ్లతో పాటు ఆఫీసులను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో ఆర్ ఎస్ ఎస్ భవన్ ఎదుట అంబేద్కర్ వాదులసహాసోపేతా నిరసన !

ఆర్ఎస్ఎస్ సభ్యులు ఆఫీస్ మూసివేసి పలాయానం..!

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్): మహారాష్ట్రలో ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) భవన్ పై అంబేద్కర్ (డా. బి.ఆర్. అంబేద్కర్) వాదులు చేసిన "దాడి" గురించి తాజా వార్తలు చూస్తే, ఇది నిజంగా హింసాత్మక దాడి కాకుండా, ఒక పెద్ద "ప్రతిష్ఠాత్మక మార్చ్ , ప్రొటెస్ట్ " గా కనిపిస్తుంది. ఇది అక్టోబర్ 25, 2025న (శుక్రవారం) మహారాష్ట్రలోని చత్రపతి సంభాజీనగర్ (గతంలో ఔరంగాబాద్)లో జరిగింది. ఇది "జన్ ఆక్రోశ్ మోర్చా" (జన ఆగ్రహ మార్చ్)గా పిలుస్తూ, వంచిత్ బహుజన్ అఘాడీ (వి బి ఏ) నాయకుడు సుజాత్ అంబేద్కర్ (డా. అంబేద్కర్ ముఖ్య అవతరాలలో ఒకరు) నేతృత్వంలో నిర్వహించబడింది. ఇది చరిత్రలో మొదటిసారి ఆర్ ఎస్ ఎస్ ఆఫీస్ ముందు ఇలాంటి పెద్ద ప్రతిష్ఠాత్మక ప్రదర్శనగా వర్ణించబడుతోంది.

ఏమి జరిగింది?...సంఘటన వివరాలు : వంచిత్ బహుజన్ అఘాడీ (వి వి ఏ) , స్థానిక అంబేద్కరైట్ సంస్థలు (దళితులు, బహుజన్ సమాజాలు) నేతృత్వంలో వేలాది మంది పాల్గొన్నారు. క్రాంతి చౌరాహ్ నుండి ఆర్ ఎస్ ఎస్ హెడ్‌క్వార్టర్స్ (భాగ్యనగర్‌లో) వరకు మార్చ్ చేశారు. ప్రతిష్ఠాత్మకంగా, వారు ఆర్ ఎస్ ఎస్ కి మూడు "బహుమతులు" ఇవ్వాలని నినాదాలు చేస్తూ వెళ్లారు :

1)భారత రాజ్యాంగం కాపీ %-% ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని గౌరవించాలని గుర్తు చేయడానికి.

2) తిరంగా జెండా %-% ఆర్ ఎస్ ఎస్ అఫీసుల్లో జాతీయ పతాకాన్ని హొయిస్ట్ చేయాలని, స్వాతంత్ర్య దినాన్ని "కాలువార్చే రోజు"గా పిలవడం ఆపాలని.

3) మహారాష్ట్ర పబ్లిక్ ట్రస్ట్ యాక్ట్ కాపీ %-% ఆర్ఎస్ఎస్ (ఇంకా రిజిస్టర్ కాని సంస్థగా) చట్టపరంగా రిజిస్టర్ అవ్వాలని చేశారు.

పోలీస్ ల జోక్యం: మార్చ్ ఆర్ ఎస్ ఎస్ ఆఫీస్ ముందు




చేరేసరికి పోలీసులు బారికేడ్‌లు వేసి ఆపేశారు. ఆర్ ఎస్ ఎస్ సభ్యులు ఆఫీస్ మూసివేసి వెళ్లిపోయారని సుజాత్ అంబేద్కర్ చెప్పారు. బహుమతులు ఇవ్వలేకపోయారు. ఎటువంటి హింస జరగలేదు. ఇది ప్రతిష్ఠాత్మక మరియు శాంతియుతంగా జరిగింది. వి బి ఏ నాయకులు "హింస కోసం వెళ్లలేదు, ఆర్ ఎస్ ఎస్ ని రాజ్యాంగ పరిధిలో ఉండమని హెచ్చరించడానికి వెళ్లాం" అని చెప్పారు.

ఎందుకు ఈ ప్రతిష్ఠ?...ప్రేరణ : ఇది రెండు యువకులపై పోలీసులు ఫిర్యాదు (ఎఫ్ ఐ ఆర్) నమోదు చేసిన సంఘటన నుండి ప్రారంభమైంది. ఇద్దరు యువకులు (వి బి ఏ సభ్యులు) ఒక ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో ఆర్ ఎస్ ఎస్ రిజిస్ట్రేషన్ క్యాంపెయిన్‌కు వ్యతిరేకించారు. ఆర్ఎస్ఎస్ అనుమతి లేకుండా రిజిస్ట్రేషన్ చేస్తోందని వారు ప్రశ్నించారు. ఆర్ ఎస్ ఎస్ ఫిర్యాదు చేయకపోయినా, పోలీసులు "స్వయం ప్రేరణ"తో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు. (నాన్-బెయిలబుల్ అపరాధాలతో). వి బి ఏ దీన్ని "మనువాది పోలీస్" (కులవాద పోలీస్) చర్యగా ఖండించింది.

విస్తృత ఆగ్రహం : వి బి ఏ,ఆర్ఎస్ఎస్ , బిజెపిని సామాజిక న్యాయం, లౌకికవాదాన్ని (సెక్యులరిజం) బలహీనపరుస్తున్నారని, అంబేద్కర్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఉన్నారని ఆరోపిస్తోంది. సుజాత్ అంబేద్కర్: "అంబేద్కరైట్ ఉద్యమం మాత్రమే ఆర్ఎస్ఎస్ ని ఎదిరించే ధైర్యం, రాజకీయ సంకల్పం కలిగి ఉంది. మేము వారి సిద్ధాంతాన్ని ఓడిస్తాం."అన్నారు.

డిమాండ్లు :

1) ఆర్ ఎస్ ఎస్పై నిషేధం విధించాలి.

2) యువకులపై ఎఫ్ ఐ ఆర్ రద్దు చేయాలి.

3) ఆర్ఎస్ఎస్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ చూపించాలి (అది రిజిస్టర్ కాని సంస్థగా ఆరోపణ). చేశారు.

ప్రభావం ప్రతిస్పందనలు...

స్థానిక ప్రభావం : మార్చ్‌లో వేలాది మంది పాల్గొన్నారు. ప్రదర్శకులు రాజ్యాంగ కాపీలు, తిరంగా పతాకాలు పట్టుకుని వెళ్లారు. వి బి ఏ దీన్ని "చరిత్రాత్మక"గా పిలుస్తోంది %-%స్వాతంత్ర్యానంతర భారతదేశంలో ఆర్ ఎస్ ఎస్ ఆఫీస్ ముందు మొదటి పెద్ద ప్రతిష్ఠ.పోలీసులు మార్చ్‌ను ఆపేశారు, కానీ హింస జరగలేదు. వి బి ఏ పోలీసులను ఆర్ ఎస్ ఎస్ కి మద్దతుగా ఆరోపించింది. ఆర్ ఎస్ ఎస్ స్పందన లేదు. (ఆఫీస్ మూసివేయడంతో). కానీ చరిత్రలో ఆర్ఎస్ఎస్ -అంబేద్కర్ మధ్య ఉద్రిక్తతలు ఉన్నాయి అంబేద్కర్ హిందూ కుల వ్యవస్థ, మను స్మృతిని విమర్శించారుబీ ఆర్ ఎస్ ఎస్ హిందూ ఐక్యతపై దృష్టి పెట్టింది. ఇటీవల బిజెపి -ఆర్ఎస్ఎస్ అంబేద్కర్ లెగసీని స్వీకరించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శలు వచ్చాయి.



# రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న దంపతులు వెన్నెల సృజన్

రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు..

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కేబిఎస్ రక్తనిధి కేంద్రంలో పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు సృజన్ వెన్నెల దంపతులు రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులను నిర్వహిస్తున్న వెన్నెల ప్రతి సంవత్సరం తన జన్మదినం సందర్భంగా రక్తదానం చేయడమే కాకుండా దంపతులిద్దరూ రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని,రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ముందుకు రావాలని, సకాలంలో రక్తం దొరకకపోతే ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉంటాయని అన్నారు,రక్తదానం చేసిన దంపతులకు ప్రశంస పత్రాలను అభినందన జ్ఞాపికను అందజేసి అభినందించడం జరిగిందని, వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాతం సిద్ధరాములు,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది వెంకటేష్,జీవన్ లు పాల్గొనడం జరిగింది.

# కిష్టయ్య మరణం అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటు

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ...



**ఆలేరు అక్టోబర్ 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వే గేటు సమీపంలో గల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయానికి 1995కు ముందు 15 సంవత్సరాల పాటు కార్యాలయ ఇంచార్జిగా పనిచేసిన జూకంటి కిష్టయ్య మరణం అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటు అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి లు అన్నారు. ఆదివారం రాత్రి కిష్టయ్య మరణించిన విషయం తెలుసుకున్నవారు సోమవారం నాడు కిష్టయ్య నివాసానికి వెళ్లి, ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, నాయకులు, కిష్టయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

# 31న భువనగిరిలో జరిగే సాంస్కృతి కారంగా రాష్ట్రస్థాయి కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసింహ....



**భువనగిరి అక్టోబర్ 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో అక్టోబర్ 31న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంలో పనిచేస్తున్న సాంస్కృతిక రంగ కార్యకర్తల రాష్ట్రస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ పిలుపునిచ్చారు. సోమవారం నాడు ఆయన సంఘం నాయకులతో కలిసి రాష్ట్ర సమావేశాల సందర్భంగా ముద్రించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమజీవుల సేదం నుండి కష్టాలను మర్చిపోవడానికి ఆట, పాట, మాట పుట్టుకొచ్చిందని గుర్తు చేశారు. సమాజంలో జరుగుతున్న అనేక అన్యాయాలపై, పాలక ప్రభుత్వాల మోసాలపై, పేదలకు భూమి దక్కాలన్న, కూలి పెరగాలన్న వ్యవసాయ కూలీలు సంఘటితంగా ఒక్కటై పోరాడడానికి అనేక రకాలైన పాటలు, నాటికలు, జానపద కళారూపాలు ఎంతగానో దోహదపడ్డాయని చెప్పారు. నేటి మనువాద సాంస్కృతిని ఎదుర్కోవడానికి, పాలకుల మోసాలను మరింత అధ్యయనం చేసి, వ్యవసాయ కూలీలను, పేదలను చైతన్యవంతం చేయడానికి సాంస్కృతిక రంగం కీలకమని అన్నారు. ఆ ఆవశ్యకతను గుర్తించి రాష్ట్రస్థాయి సమావేశం అక్టోబర్ 31న బోనగిరి పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలి రంగంలో పనిచేస్తున్న సాంగ్స్ కళాకారులు, రచయితలు, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా నాయకులు సిలివేరు ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు....

# వాటర్ ప్లాంట్ కొరకు బోరు వేయించిన : కె ఆర్ జి ఆర్ ఆర్మీ లింగోజు కిరణ్ కుమార్...!!



**చండూరు అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండల కేంద్రంలో పదో వార్డు ప్రజలు నీళ్ల లేక నానా ఇబ్బందులు పడుతున్న పదో వార్డు ప్రజలు ఈ విషయం తెలుసుకున్న కేఆర్జిఆర్ ఆర్మీ లింగోజు కిరణ్ కుమార్ వెంటనే వాటర్ ప్లాంట్ నిర్వహించడానికి, బోరు వేయించడం జరిగింది... ఈ కార్యక్రమంలో పదో వార్డు ప్రజలు లింగోజి కిరణ్ కుమార్ దంపతులకు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కురుపాటి నరేష్,పదో వార్డు ప్రజలు, రాజన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# ఎగవేతలే అంబానీ వ్యాపారమా....

**ముంబై అక్టోబర్ 27. (అఖండభూమి న్యూస్):** ప్రముఖ వ్యాపారవేత్త అనిల్ అంబానీ కంపెనీ రిలయన్స్ కమ్యూనికేషన్ ఉన్న 47.251 కోట్ల అప్పులో చెల్లించాల్సిన 46. 796 కోట్లను బ్యాంకులు ఇటీవల మాఫీ చేశాయి. ఇప్పుడు ఆయనే మళ్లీ పదివేల కోట్లను రిలయన్స్ పవర్ లో పెట్టుబడి పెట్టనున్నారు. జనం చెల్లించే పనులు ఎటువైపు వెళుతున్నాయో చెప్పలేని ప్రభుత్వాలు, ప్రజల సొమ్మును మాత్రం కార్పోరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్పూ, దేశ ప్రజల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి....

# శ్రావణమాసం ప్రారంభ సందర్భంగా భక్తులచే కిటకిటలాడిన బుగ్గ రాజారాజేశ్వర దేవస్థానం






**బెల్లంపల్లి అక్టోబర్ 27(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ బుగ్గ రాజారాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం భక్తుల తాకిడి మొదలైంది.శ్రావణమాస ప్రారంభ మెదటి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారికీ అభిషేకాలు చేసారు.ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భజనలు కీర్తనలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు.చుట్టూ ప్రక్కల గ్రామాల భక్తులు కార్తీక వన భోజనాలకు రావడం ఆలయ ప్రాంగణం కిటకిట లాడింది.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సతీష్ శర్మ మాట్లాడుతూ...శ్రీ బుగ్గ రాజ రాజేశ్వర స్వామి వారిని కార్తీక మాసం సోమవారం ప్రత్యేకమైన రోజు కావడంతో స్వామి వారిని దర్శించిన, స్పర్శించిన స్వామివారి సన్నిధిలో ధ్యానం చేసిన,కీర్తించిన సకల శుభాలు కలుగుతాయన్నారు.అందువల్ల ఈ కార్తీక మాస సోమవారానికి అంత ప్రత్యేకత, స్వయంభుగా వెలసిన రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో భక్తులు వారి వారి కోరికలను తీర్చమని కోరుకొని పునీతులు కావాలని,పరమశివుని ఆశీస్సులు భక్తులకు కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగిందన్నారు...

# ఇందిరమ్మ ఇండ్లకు కోత విధించనున్న ప్రభుత్వం....

లబ్ధిదారులకు గుదిబండగా మారనున్న ప్రభుత్వ నిర్ణయం....



**హైదరాబాద్ అక్టోబర్ 27. (అఖండభూమి న్యూస్):** ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వ నిర్ణయం గుది పండగ మారనుంది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి పైకప్పు పూర్తయిన తర్వాత చెల్లించే చివరి బిల్లులో 60000 కోత పెట్టనుంది. మినహాయించిన మొత్తంతో ఉపాధి హామీ పనులు చేపడతామని చెప్పిన ప్రభుత్వం. ఉపాధి హామీ పనులలో ఏ ఏ పనులు పూర్తి చేస్తారో స్పష్టం చేయకుండా దోబూచులాడుతున్న ప్రభుత్వం. లబ్ధిదారులు ప్రభుత్వానికి సహకరించాలని కోరిన మంత్రి పొంగులేటి. రోజుకో ప్రభుత్వ నిబంధనలతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికే ఇంటి నిర్మాణ పనిని గుండు గుత్తగా మేస్త్రికి అప్పగించాక ఇదేం మెలిక అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఇండ్ల సంగతి ఏమిటో ఇప్పటివరకు ప్రభుత్వం స్పష్టం చేయకపోవడంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు అధికారులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు....

# భాస్కర్ రెడ్డి మరణం బాధాకరం....




**ఆలేరు అక్టోబర్ 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కేంద్రంలో ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ ప్రమాదంతో మరణించిన భాస్కర్ రెడ్డి మరణానికి నిరసనగా సోమవారం నాడు ఆలేరు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తు కేంద్రం కార్మికులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ అందరితో కలగలుపుగా ఉండే భాస్కర్ రెడ్డి విద్యుత్ ప్రమాదంలో మరణించడం బాధాకరమైన విషయం అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఉపేందర్, కోల విక్రమ్ గౌడ్, రాము, భాస్కర్, నాగరాజు, సతీష్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు....

## విద్యాదాత కుమారుని పెండ్లికి రావాలని పెండ్లి పత్రికతో పాటు ఇంటికో చీర..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా జనగామ గ్రామంలో ప్రతి ఇంటికి వివాహ పత్రిక తో పాటు చీర భావను అందజేశారు. బిబిపేట మండలంలోని జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, విద్యాదాత తిమ్మయ్య గారి రజని - సుభాష్ రెడ్డి ల కుమారుడు నిహాంత్ రెడ్డి - హర్షిత వివాహము నవంబర్ 7 హైదరాబాదులోనీ శంషాబాద్లో జరిగే వివాహ పత్రికను జనగామ గ్రామంలో ఆదివారం ఇంటింటికి అందజేశారు. వివాహ పత్రికతో పాటు చీరలను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, సైదు గారి అశోక్ గౌడ్, జీవన్ రెడ్డి, సిద్ధ రామ్ రెడ్డి, బోదాసు సాయి, నీల స్వామి, అంకన్నగారి సుమన్ గౌడ్, పాత స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బస్ ప్రమాదంలో మరణించిన మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య



**గుండాల అక్టోబర్ 27.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండలంలోని వస్తా కొండూరు గ్రామానికి చెందిన మహేశ్వరం అనూష రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ సోమవారం నాడు అనుష రెడ్డి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ముందడి కృష్ణారెడ్డి, ఎండి ఖలీల్, రాములు, పూర్ణ, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.....

## శబ్దిపూర్ మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కోటపై ప్రజావాణిలో ఫిర్యాదు






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి మండలం శబ్దిపూర్ గ్రామానికి చెందిన మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతపై ప్రతి వారం మాదిరిగా సోమవారం కలెక్టరేట్లో ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. పాఠశాలలో వెంటనే సరిపడా ఉపాధ్యాయుల నియమించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయుల నియామకాలు జరిపి విద్యాబోధన మెరుగుపరచాలని ప్రజావాణిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి కామారెడ్డి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుంట రవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించిన సీఐ కే.శ్రీనివాసరావు.



**బెల్లంపల్లి అక్టోబర్ 27(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మొదటి పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాస రావు సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ విద్యార్థిని విద్యార్థులతో విద్య యొక్క ఆవశ్యకతను అలాగే ఉద్యోగ ఉపాధి అవకాశాలను వారికీ వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. విద్యార్థి దశ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ చెడు స్నేహాలు చేయకుండా మంచి నడవడికను కలిగి ఉండి క్రమశిక్షణ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ఎలాంటి మత్తు మారకద్రవ్యాలకు అలవాటు కాకుండా వాటి వల్ల జరిగే దుష్ప్రయోజనాలను చాలా చక్కగా వివరించారు. ఆంటీ డ్రగ్స్ యొక్క ఆవశ్యకతను వివరిస్తూ వాటిని నివారించడంలో పోలీస్ యొక్క పాత్రను వివరిస్తూ విద్యార్థులకు వ్యాసరస పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, బెల్లంపల్లి పట్టణ సీఐ కె. శ్రీనివాసరావు పోలీస్ సిబ్బంది కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు...

## తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్ ను తనికి చేసిన డిసిపీ భాస్కర్









**బెల్లంపల్లి అక్టోబర్ 27(అఖండ భూమి న్యూస్):** వార్షిక తనిఖీలో భాగంగా సోమవారం ఏ.భాస్కర్,ఐపీఎస్,డిప్యూటీ కమిషనర్ అఫ్ పోలీస్ మంచిర్యాల తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసారు. తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాలు వాటి గురించి తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. పిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలని రిసెప్షన్ ఆఫీసర్ అలాగే స్టాఫ్ కి సూచించారు. ఈ సందగర్బంగా పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలని, రౌడీ షీటర్స్, హిస్టరీ షీటర్స్, అనుమానితుల పైన నిరంతర నిఘా పెట్టాలని అదేశించారు. సైబర్ నేరాలు, గంజాయి మత్తు పదార్థాలు, పోక్సో చట్టం, షీ టీమ్స్, భరోసా సెంటర్, 100 డయల్ పైన ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నేరాల నియంత్రన పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కాగా పోలిస్టేషన్ లోని ఫైళు ళ్ళ,రికార్డు లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్, పరిసరాలను పరిశీలించి ఎస్సై బీ.రామకృష్ణను, సిబ్బందిని అభినందించారు. మంచిర్యాల డీసీపీ వెంట బెల్లంపల్లి ఏసీపీ ఏ.రవికుమార్ బెల్లంపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.హనోక్ సిబ్బంది తదితరులు ఉన్నారు...

## అనూష రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి, ప్రభుత్వ విప్







**గుండాల అక్టోబర్ 27. (అఖండభూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలులో ఇటీవల జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వస్తా కొండూరుగ్రామానికి చెందిన అనూష రెడ్డి కుటుంబాన్ని సోమవారం నాడు రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు అనూష రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. అనూష రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అండదండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్, రాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనూష రెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## సొంత భవనాలతో ప్రజలకు మరిన్ని సౌకర్యాలు....















మంత్రి, ప్రభుత్వ విప్....





**మోట కొండూరు అక్టోబర్ 27. (అఖండభూమి న్యూస్):** ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఉండడం వలన తమ అవసరాల కోసం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని రోడ్లు భవనాలు, సినిమా తో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మూట కొండూరు మండల కేంద్రంలో నూతన తహాశీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమాలలో పాల్గొన్న వారు అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ గత పది సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపిన కేసీఆర్ నూతన మండలాలను ఏర్పాటు చేసి సొంత భవనాలను నిర్మించకుండా, అద్దె భవనాలలో ప్రభుత్వ కార్యాలయాలను నిర్వహించడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించి, ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తూ, ప్రజల మన్ననలు పొందడమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ముందుకు సాగుతూ అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించి, ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## సంతోష్ రావు, హరీష్ రావు, నవీన్ రావులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రభుత్వ విప్, భువనగిరి ఎంపీలు







**యాదగిరిగుట్ట అక్టోబర్ 27.(అఖండభూమి న్యూస్):** బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ కవిత అందించిన ఆధారాలతో సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో మాజీ ఎంపీ సంతోష్ రావు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, నాయకులు నవీన్ రావ్ లపై ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవిత ఇచ్చిన సాక్షాలను ఆధారంగా చేసుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి, ప్రభుత్వ విప్, ఎంపీ, ఎమ్మెల్యేలు...





**భువనగిరి అక్టోబర్ 27. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన పత్తి, ధాన్యం కొనుగోలుపై జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వెంకటరెడ్డి మాట్లాడుతూ పత్తి, దాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసుకొని, వెంటనే ధాన్యం కొనుగోలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతాంగం అవసరాలను తీర్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకొని, ముందుకు సాగుతుందని చెప్పారు. రాష్ట్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకొని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని రకాల చర్యలు తీసుకోని, రైతుల మన్ననలు పొందేందుకు అధికారులు కృషి చేసినప్పుడే రైతులలో ప్రభుత్వంపై సదుద్దేశం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.....

## పదో వార్డు ప్రజలకు అందుబాటులో నీళ్ల మోటర్ ఏర్పాటుచేసిన : కె ఆర్ జి ఆర్ ఆర్మీ లింగోజి కిరణ్ కుమార్...!!



**చండూరు అక్టోబర్ 27 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండల కేంద్రంలో పదో వార్డు లో గతంలో నిర్వహించబడిన బోర్ ని మళ్లీ పునర్నిర్మాణం రీ కన్స్ట్రక్షన్ గా మార్చి పదో వార్డు ప్రజలు నీళ్ల కోసం ఇబ్బంది పడుతుండగా మన ప్రియతమ నాయకులు మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ ఎమ్మెల్యే టైగర్ శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రధాన అనుచరుడు లింగోజు కిరణ్ కుమార్ కె ఆర్ జి ఆర్ ఆర్మీ వెంటనే విషయం తెలుసుకొని ఆ బోరుని మళ్లీ పునర్నిర్మాణంగా మార్చి, మోటర్ ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులో ఉండేలాగా నిర్వహించారు... పదో వార్డు ప్రజలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన లింగోజు కిరణ్ కుమార్ కె ఆర్ జి ఆర్ ఆర్మీ కు కృతజ్ఞతలు తెలిపారు...

## ఈ జీవితం ఆయనకే అంకితం -తేజ సజ్జ



చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరియర్ మొదలుపెట్టి.. సమంత లీడ్ రోల్ పోషిస్తూ వచ్చిన 'ఓ బేబీ' చిత్రం ద్వారా క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటించి, ఆ తర్వాత ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన 'జాంబిరెడ్డి' సినిమాతో హీరోగా మారారు. ఇక హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా హీరోగా ప్రేక్షకులను మెప్పించిన తేజ సజ్జా.. ఇప్పుడు సూపర్ యోధాగా మిరాయ్ చిత్రంతో సెప్టెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ నేపథ్యంలోనే పలు ఇంటర్వ్యూలలో పాల్గొంటున్న తేజా సజ్జా తన జీవితం ఆయనకే అంకితం అంటూ పలు ఊహించని కామెంట్లు చేశారు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.తేజ సజ్జా తన మిరాయ్ మూవీ ప్రమోషన్స్ లో మాట్లాడుతూ.. "నేను ఇండస్ట్రీలోకి రావడానికి మెయిన్ కారణం చిరంజీవి గారే.. చిరంజీవి సార్ ఆరోజు నా ఫోటో చూజ్ చేసుకోకపోయి ఉంటే నేను ఇప్పుడు ఇండస్ట్రీలో ఉండేవాడిని కాదు.ఎందుకంటే 'చూడాలని ఉంది' సినిమా టైంలో చాలామంది చిన్న పిల్లల ఫోటోలు చిరంజీవి సార్ దగ్గరికి వచ్చాయి.. అందులో ఎవరినైనా ఒకరిని సెలెక్ట్ చేయమని సార్ కి చెప్పారు.కానీ ఆయన ఆరోజు నా ఫోటోనే సెలెక్ట్ చేశారు. ఒకవేళ ఆరోజు చిరంజీవి సార్ నా ఫోటో సెలెక్ట్ చేయకపోయి ఉంటే ఈ రోజు ఇండస్ట్రీలో నేను ఉండే వాడిని కాదు. ఒకరకంగా చెప్పాలి అంటే ఈ సినిమా జీవితం ఆయనకే అంకితం" అంటూ తేజా సజ్జా ఇన్ డైరెక్ట్ గా కామెంట్ చేశారు.ఇంకా ఆయన మాట్లాడుతూ.. "నా చిన్నతనంలో నేను ఎంతోమంది గొప్ప వ్యక్తుల మధ్య పెరిగాను. ముఖ్యంగా చిరంజీవి నన్ను సొంత కొడుకులాగే చూసుకున్నారు.అందుకే చిరంజీవి సార్ మీద నాకు చాలా గౌరవం.. ఇక చిన్నతనంలో చాలామంది హీరోలతో నటించాను. పెద్దయ్యాక కూడా హీరో అవుతాను.. సినిమాల్లోనే రాణిస్తాను అని చెబితే మా వాళ్ళు భయపడ్డారు. ఎందుకంటే బ్యాక్ గ్రౌండ్ లేదు కాబట్టి.. ఇండస్ట్రీలో పరిస్థితులు ఎలా ఉంటాయో అని మా వాళ్లకు భయం.కానీ పట్టుబట్టి ఇండస్ట్రీలోకి వచ్చాను.హనుమాన్ మూవీ హిట్ అయిన సమయంలో చిరంజీవి సార్ నాకు ఫోన్ చేసి దాదాపు 20 నిమిషాలు మాట్లాడి ఇండస్ట్రీలో ఎలా నిలదొక్కుకోవాలి.. ఎలాంటి సినిమాలు చూజ్ చేసుకోవాలి..ఫ్యూచర్లో ఎలా ఉండాలి అని ఎన్నో విషయాలు చెప్పారు. నేను చేసిన ఓ బేబీ సినిమా టైంలో నేను ఇండస్ట్రీలో అందరికీ తెలియడం కోసం సమంత నన్నే ప్రమోషన్స్ కి ఎక్కువగా వెళ్ళమన్నారు.సినిమాల్లోకి వచ్చిన కొత్తలో అందరిలాగే నేను కూడా ఇబ్బందులు పడ్డాను.. ఎంతోమంది మొహం మీద తిరస్కరించిన వాళ్ళు ఉన్నారు.అలా ఎన్నో అవమానాలు, ఛీదరింపులు, ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. ఎన్నో కష్టాలు పడ్డ తర్వాత నా మీద నాకు నమ్మకం కలిగింది.ఏదైనా సాధించగలను అని ఫిక్స్ అయ్యి ఇండస్ట్రీలోకి వచ్చాను.చాలామంది సినిమాల్లోకి వచ్చిన కొత్తలో నన్ను మోసం చేశారు. అందులో పెద్ద పెద్ద వాళ్లే ఉన్నారు. ఓ స్టార్ డైరెక్టర్ అయితే నన్ను ఆయన సినిమా కోసం తీసుకొని..ఏకంగా 15 రోజులు షూట్ చేశాక అందులో నుండి తీసేశారు. కానీ ఆ తర్వాతే నా ప్లేస్ లో వేరే హీరోని తీసుకుంటారని అర్థమైంది. ఇక ఆ హీరోకి సీన్స్ ఎలా ఉంటాయో చూపించడం కోసమే నాతో మాక్ షూట్ చేశారని చాలా లేటుగా అర్థమైంది అంటూ తనకి ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో జరిగిన చేదు అనుభవాలను కూడా పంచుకున్నారు తేజ సజ్జా.. అయితే ఆ డైరెక్టర్ ఎవరు అనేది మాత్రం బయట పెట్టలేదు.

## నేను ఎవరి కెరీర్‌ను నాశనం చేయలేదు: సల్మాన్ ఖాన్



సల్మాన్ ఖాన్ సినీపరిశ్రమను నియంత్రిస్తాడని, అతడు ఒక గూండా, రాబందు అని విమర్శించాడు దబాంగ్ దర్శకుడు అభినవ్ కశ్యప్. సల్మాన్ ఖాన్ సినీపరిశ్రమను నియంత్రిస్తాడని, అతడు ఒక గూండా, రాబందు అని విమర్శించాడు దబాంగ్ దర్శకుడు అభినవ్ కశ్యప్. అతడి తీవ్ర ఆరోపణలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. తాను దబాంగ్ 2 కి దర్శకత్వం వహించనని చెప్పినందుకు తనపై చాలా దుష్ప్రచారం సాగించారని సల్మాన్ పైనా, అతడి కుటుంబీకుల పైనా ఆరోపించారు అభినవ్. దబాంగ్ దర్శకుడి ఆరోపణల నేపథ్యంలో.. సల్మాన్ ఖాన్ ఇంత దుర్మార్గుడా? అంటూ సోషల్ మీడియాల్లో చర్చ నడిచింది. సల్మాన్ చాలామంది జీవితాలను కెరీర్ ని నిలబెట్టాడని చెబుతుంటారు. అతడు ఇప్పటికే చాలా మంది ఔత్సాహిక నటీనటులను వెండితెరకు పరిచయం చేసాడు. నటవారసులను కూడా ఇండస్ట్రీలో ప్రవేశ పెట్టాడు. వాళ్లలో కొందరు బాగానే అవకాశాలు అందుకుంటున్నారు. కానీ అభినవ్ కశ్యప్ తీవ్ర ఆరోపణలు ఆశ్చర్యం కలిగించాయి. ఇప్పుడు బిగ్ బాస్ షోలో పార్టిసిపెంట్ సల్మాన్ పై ఇదే తరహా కామెంట్ చేయడం షాకిస్తోంది. బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ ఇటీవల బిగ్ బాస్ 19 వీకెండ్ కా వార్ కార్యక్రమంలో తనపై జరుగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టారు. తాను ఎవరి కెరీర్‌ను నాశనం చేయలేదని, అయితే కొందరు తమ కెరీర్ ని నాశనం చేస్తున్నానని ఆరోపిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఆదివారం ఎపిసోడ్‌లో వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చిన తన సోదరుడు షాబాజ్ బాదేశాకు మద్దతుగా షెహ్నాజ్ కనిపించింది. మీరు చాలా మంది కెరీర్‌లను నాశనం చేశారట కదా? అని షెహ్నాజ్ ఈ షోలో నేరుగా సల్మాన్ ని ప్రశ్నించింది. నేను ఎవరి కెరీర్‌ను చేయలేదు. కెరీర్‌లను తయారు చేసేది దేవుడు.. నేను కాదు. చాలా మంది కెరీర్‌లను నాశనం చేశానని నాపై ఆరోపణలొచ్చాయి. ముఖ్యంగా కెరీర్‌లు నాశనం అయిన వారు ఎవరూ నా చేతుల్లో లేరు. కానీ ఈ రోజుల్లో నాశనం కావడం సర్వసాధారణం. అయినా నేను ఎవరి కెరీర్‌ను నాశనం చేసాను? నేను నాశనం చేయగలిగితే.. అది నా కెరీర్‌ను మాత్రమే! అని సల్మాన్ వివరణ ఇచ్చాడు. ఈ ఎపిసోడ్ లో ప్రత్యక్షమైన షెహ్నాజ్ గిల్ ఎవరో పరిచయం అవసరం లేదు. బిగ్ బాస్ 13 లో పాపులర్ పోటీదారు. సల్మాన్ ఖాన్ కిసీ కా భాయ్ కిసీ కి జాన్(2023) తో బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. వీరం రీమేక్ గా రూపొందించిన ఈ సినిమా డిజాస్టరైన సంగతి తెలిసిందే.

## సోలో రిలీజ్ రష్మిక మూవీకి కలిసి వచ్చేనా..?





టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలుగుతున్న రష్మిక మందన్న మరో వైపు బాలీవుడ్‌లోనూ వరుస సినిమాలతో అలరించే ప్రయత్నం చేస్తోంది. 2022లో 'గుడ్ బై' సినిమాతో బాలీవుడ్‌లో అడుగు పెట్టిన రష్మిక మందన్న ఆ సినిమాతో కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకోలేక పోయింది. పుష్ప సినిమాతో వచ్చిన క్రేజ్‌తో హిందీలో వరుస ఆఫర్లు దక్కించుకుంటూనే ఉంది. మొదటి సినిమా ఫ్లాప్ అయినా బ్యాక్ టు బ్యాక్ సినిమా ఆఫర్లు సొంతం చేసుకుంది. 2023లో మిషన్ మజ్ను సినిమాతో వచ్చింది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆడలేదు. అయినా కూడా రణబీర్ కపూర్ హీరోగా తెలుగు దర్శకుడు సందీప్ వంగ దర్శకత్వంలో వచ్చిన యానిమల్ సినిమాలో హీరోయిన్‌గా నటించింది. యానిమల్ సినిమా దాదాపుగా వెయ్యి కోట్ల రూపాయల వసూళ్లు సాధించడంతో పాటు, రష్మికకి మంచి స్టార్‌డం తెచ్చి పెట్టింది.యానిమల్ తర్వాత బాలీవుడ్ నుంచి మరిన్ని సినిమా ఆఫర్లు వస్తున్నాయి. రష్మిక ఒప్పుకోవాలే కానీ ఏడాదికి రెండు మూడు బాలీవుడ్ సినిమాలను చేసే అవకాశాలు వచ్చాయట. కానీ రష్మిక మాత్రం ఆచితూచి సినిమాలు చేస్తూ వచ్చింది. ఛావా సినిమాతో మరో బ్లాక్ బస్టర్‌ను బాలీవుడ్‌లో అందుకున్న రష్మిక మందన్నకి సల్మాన్ ఖాన్ తో నటించిన సికిందర్ సినిమా చాలా పెద్ద నిరాశను మిగిల్చింది. మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన సికిందర్ మూవీ బాక్సాఫీస్ వద్ద పెద్ద ఫ్లాప్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈమె చేతిలో బాలీవుడ్ మూవీ 'థామ' ఉంది. వచ్చే నెలలో దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా విషయమై రష్మిక చాలా నమ్మకంగా కనిపిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 21న ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చకచక జరుగుతున్నాయని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు.టాలీవుడ్ సినిమాలకు సంక్రాంతి, దసరా సీజన్ అత్యంత కీలకమైనది అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా సంక్రాంతికి వచ్చే ఫ్యామిలీ సినిమాలు ఈజీగా వంద కోట్ల వసూళ్లు రాబట్టే అవకాశాలు ఉన్నాయి. బాలీవుడ్‌లోనూ అదే సెంటిమెంట్ ఉంది. అయితే సంక్రాంతికి కాకుండా హిందీ సినిమాలు దీపావళికి వస్తే భారీ విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉంటాయి. బాలీవుడ్ స్టార్స్ లో ఎక్కువ శాతం మంది తమ సినిమాను ఏదో ఒక దీపావళికి తీసుకు రావాలని ఆశ పడుతారు. ప్రతిసారి మాదిరిగానే ఈ సారి కూడా దీపావళికి మూడు నాలుగు సినిమాలు బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద పోటీకి నిలుస్తాయని అనుకున్నారు. కానీ అనివార్య కారణాల వల్ల సినిమాలు ఆలస్యం అవుతూ వచ్చి, చివరకు 2025 దీపావళికి కేవలం రష్మిక మందన్న, ఆయుష్మాన్ ఖురానా కలిసి నటించిన 'థామ' సినిమా మాత్రమే విడుదల కాబోతుంది.దీపావళికి వస్తుందని ఆశించిన ధురంధర్ సినిమాను వాయిదా వేశారు. క్రిస్మస్ కానుకగా ఆసినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా కాంతార చాప్టర్ 1 సినిమాను సైతం 2025 దీపావళికి వస్తుందని అంతా భావించారు. కానీ ధురంధర్ సినిమా మాదిరిగానే కాంతార సినిమా దీపావళి బరిలో నిలవడం లేదు. ఇతర హిందీ సినిమాలు ఏవీ కూడా దీపావళికి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. దాంతో థామ సినిమా సోలో రిలీజ్ కానుంది. రష్మిక మందన్న ఈ మధ్య కాలంలో బాలీవుడ్‌లో నిరాశ పరిచిన నేపథ్యంలో ఈ సినిమాపై చాలా ఆశలు పెట్టుకుని అభిమానులు ఎదురు చూస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తున్న రష్మిక మందన్నకి థామా సినిమా హిట్ అయితే తప్ప ముందు ముందు రాబోతున్న సినిమాలకు మార్కెట్ క్రియేట్ అయ్యే పరిస్థితి లేదు.

## నాని.. ఆ రెండిటి లెక్క వేరే లెవెలా..?



న్యాచురల్ స్టార్ నాని ది ప్యారడైజ్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాను నాని ఇప్పటివరకు తీసిన సినిమాలన్నిటి కన్నా ఎక్కువ బడ్జెట్ తో తీస్తున్నారు. నాని కూడా కథ బాగా రావడతో ఎక్కడ కాంప్రమైజ్ అవ్వట్లేదని టాక్. ది ప్యారడైజ్ సినిమా నాని కెరీర్ లోనే హైయ్యెస్ట్ బడ్జెట్ రాబోతుంది. ఈ సినిమాతో మరోసారి తన మాస్ స్టామినా ప్రూవ్ చేయాలని చూస్తున్నాడు నాని. ప్యారడైజ్ సినిమా 2026 మార్చి ఎండింగ్ కి రిలీజ్ ప్లాన్ చేశాడు నాని.ఈ సినిమా తర్వాత నాని సుజిత్ డైరెక్షన్ లో ఒక స్టైలిష్ యాక్షన్ సినిమా చేస్తాడని టాక్. ఓజీ తర్వాత సుజిత్ నానితో చేయడం ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. ఈ సినిమాను డివివి దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారట. నాని ది ప్యారడైజ్ ఒక లెక్కగా వస్తుంటే దాన్ని మించేలా నాని సుజిత్ సినిమాతో రాబోతున్నాడు. నెక్స్ట్ సమ్మర్ ది ప్యారడైజ్ రిలీజ్ అవ్వడం ఆలస్యం నాని సుజిత్ సినిమా మీద ఫోకస్ చేస్తాడని తెలుస్తుంది. ఐతే నాని కూడా ఈ రెండు సినిమాలతో తన మార్కెట్ ని మరింత పెంచుకోవాలని చూస్తున్నాడు.అందుకే రాబోతున్న రెండు సినిమాలు ఒకదాన్ని మించి మరొకటి అనిపిస్తాయట. శ్రీకాంత్ ఓదెల ది ప్యారడైజ్ అయితే వేరే లెవెల్ లో ఉంటుందని ఇప్పటికే సినిమా ప్రోమోలతో అర్థమైంది. ఇక సినిమా వస్తే ఎలాంటి హంగామా చేస్తుందో చూడాలి. సినిమాలో నాని జడల్ రోల్ లో దుమ్ము దులిపేస్తాడని టాక్.సుజిత్ ఓజీ తర్వాత చేయబోతున్న నాని సినిమా కూడా భారీ స్థాయిలో ఉండబోతుందట. ఈ సినిమా మేజర్ పార్ట్ యూరప్ లో ఉంటుందట. సినిమాలో సౌత్ ఇండియా స్టార్ ఒకరు ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తారని టాక్. మొత్తానికి నాని ప్లానింగ్ మరోసారి టాక్ ఆఫ్ ది టాలీవుడ్ గా మారింది. టైర్ 2 హీరోల్లో నానినే కంటిన్యూగా సక్సెస్ ఫుల్ సినిమాలు చేస్తూ వస్తున్నాడు. తప్పకుండా నాని ఈ రెండిటితో కూడా తన మార్క్ హిట్ అందుకుంటాడని అంటున్నారు. ఐతే నాని నుంచి దసరా సినిమా వస్తేనే సర్ ప్రైజ్ అయిన ఆడియన్స్ ఈసారి ది ప్యారడైజ్ లో ఊర మాస్ సినిమా వస్తుంది.సుజిత్ సినిమా విషయంలో కూడా యాక్షన్ బ్లాక్స్ నెక్స్ట్ లెవెల్ ప్లానింగ్ ఉందట. ఈ సినిమాల అప్డేట్స్ నాని ఫ్యాన్స్ ని సూపర్ ఎగ్జైట్ అయ్యేలా చేస్తున్నాయి.

## చైనా వాల్ దాటిన 'మిరాయ్' పాప



చూస్తుండగానే చైనా వాల్ దాటేయబోతోంది ఈ కొత్తమ్మాయ్. మిరాయ్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా దేశాలన్నీ చుట్టేయబోతోంది.చూస్తుండగానే చైనా వాల్ దాటేయబోతోంది ఈ కొత్తమ్మాయ్. మిరాయ్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా దేశాలన్నీ చుట్టేయబోతోంది. ముంబైలో ఒక్క ఛాన్స్ అంటూ అవకాశాల కోసం వెతికిన ఈ మోడల్ కం నటి, ఉన్నట్టుండి తేజ సజ్జా సినిమాతో వరల్డ్ ఫేమస్ కాబోతోంది. కొత్తమ్మాయ్ అయినా కానీ తనవైన వన్నె చిన్నెలు, గ్లామరస్ లుక్ తో మతులు చెడగొడుతోంది. ప్రస్తుతం ఏ నోట విన్నా ఈ అమ్మడి లక్ గురించే గుసగుస. పేరు రితిక నాయక్. ఢిల్లీలోని ఒడియా కుటుంబంలో జన్మించిన ఈ ప్రతిభావని టాలీవుడ్ లో వరుస అవకాశాలు అందుకుంటోంది. 2019లో ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ యొక్క 12వ సీజన్‌ను గెలుచుకున్న తర్వాత వినోద పరిశ్రమలో బిగ్ డ్రీమ్స్ ని నెరవేర్చుకోవడానికి ప్రయాణం ప్రారంభించింది. కాలేజ్ డేస్ నుంచే నటన అంటే ఈ భామకు ఆసక్తి. ఆరంభం అశోక వనంలో అర్జున కళ్యాణం (2022)తో తెరంగేట్రం చేసింది. ఈ చిత్రంలో వసుధగా తనదైన అద్భుత నటనతో యువతరాన్ని ఆకట్టుకుంది. విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి విద్యాసాగర్ చింత దర్శకత్వం వహించారు. ఈ రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామాలో రితిక నటనకు ప్రశంసలు దక్కాయి. ఆ తర్వాత రవితేజ ఈగిల్ లో కీలక పాత్ర పోషించినా పెద్దగా గుర్తింపు దక్కలేదు. ఇప్పుడు మిరాయ్ చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా పాపులరైపోతోంది. హనుమాన్ చిత్రంతో తేజ సజ్జా పాన్ ఇండియా స్టార్ గా గుర్తింపు తెచ్చుకోవడంతో ఇప్పుడు ఇది ఈ భామకు కూడా కలిసొస్తోంది. మిరాయ్ కథ, విజువలైజేషన్ పాన్ ఇండియా అప్పీల్ తో అలరించడంతో మార్కెట్లో ఈ మూవీపై బోలెడంత బజ్ పెరిగింది. ఇక ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొడితే, తేజ సజ్జాతో పాటు రితిక నాయక్ దశ తిరిగిపోతుందని కూడా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతానికి కొత్తమ్మాయే అయినా, సినిమా రిలీజ్ తర్వాత అమాంతం తన రేంజ్ మారిపోతుందని అభిమానులు భావిస్తున్నారు. ఇక రితిక ఇప్పటికే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సినిమాలోను అవకాశం అందుకుంది. ఈ ఏడాది మార్చిలో ఈ సినిమా ప్రారంభమైంది. చూస్తుండగానే మిరాయ్ పాప చైనా వాల్ దాటేస్తోంది.. దేవీశ్రీ పాడిన పాటలోని ఒక అద్భుతమైన సింగిల్ లైనర్ వర్ణనలా ఇండస్ట్రీలో దూసుకుపోతోంది

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559